నవతెలంగాణ
నవ్యత తెలుగు దినపత్రిక
1
వరంగల్
గురువారం | ఫిబ్రవరి 08, 2024 | www.navatelangana.com

జోరుగా వరి సాగు.. సమద్ధిగా నీరు..

నవతెలంగాణ-ఖానాపురం



పాకాల ఆయకట్టు పూర్తి తైబందీని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రకటించడంతో పాకాల ఆయకట్టు రైతులు జోరుగా వరి సాగు చేస్తున్నారని, యాసంగి వరిసాగుకు సరిపడ నీరు పాకాల చెరువులో సమద్ధిగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశానుసారంగా బుధవారం పాకాల చెరువుని సందర్శించి నీటిని పరిశీలిం చారు.గత నెలలో పాకాల నీటిని విడుదల చేసిన తరుణంలో 21.1 ఫీట్ల నీరు ఉండగా.. ప్రస్తుత పాకాల చెరువు నీటిమట్టం 22.9 ఉందని అన్నారు.. రామప్ప నుండి పాకాల తరలిస్తున్న నీరు రైతుల నారుమడులకు సరిపోను విడుదల చేయగా ఇంకా ఎక్కువ మొత్తంలో నీరు నిల్వ ఉంటుందని అన్నారు. ఆయకట్టు రైతులు అధైర్యపడవద్దని, ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే సహకారంతో పూర్తిస్థాయిలో పంట పొలాలకు నీరు అందిస్తామని తెలిపారు.ఈ పరిశీలనలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, తదితర కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు

మోగి పురుగు నివారణకు చర్యలు

నవతెలంగాణ - చెన్నారావుపేట



మోగి పురుగుల ఉధతి ఉన్నచో ఫోర్ జి కార్తీప్ కోర్లెడ్ గుళికలను వాడాలని జిల్లా వ్యవసాయ అధికారి డి ఉష, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్ఎఫ్ఎస్ఎం పి . సారంగం తెలి పారు. బుధవారం మండల పరిధిలోని ఉప్పరపల్లి తదితర గ్రామాలలో వరి పొలాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం రబీ సీజన్లో వరి పంట పిలక దశలో ఉందన్నారు. వరి పంటకు మోగి పురుగు సల్పందు వలన వరి నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. వరి వేరులలో కుళ్ళిపోయి పిలుకలు మాడినట్లు, ఎండినట్లు లక్షణాలు గమనించవచ్చు అన్నారు. ఇది చౌడు నెలల్లో ఎక్కువగా ఉంటుందని నివారణకు వరి పొలాల్లో నీటిని పూర్తిగా తీసివేసి పొలాన్ని ఆరబెట్టాలన్నారు. తడి పొడి పద్ధతిలో నీటి తడులు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఓ వినయ్, రైతులు చిలపక స్వామి పాల్గొన్నారు.



యజమాని పేరుతో ఇంటి నెంబర్ ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య

జీడబ్ల్యుఎంసీ ఎదుట సీపీఐ(ఎం) ధర్నా

నవతెలంగాణ-వరంగల్

యజమాని పేరుతో ఇంటి నంబర్ ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య అన్నారు. సీపీఐ(ఎం) రామన్నపేట జోన్ కమిటీ ఆధ్వర్యం లో సీపీఐ(ఎం) కార్యవర్గ సభ్యులు సింగారపు బాబు అధ్యక్షతన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 151 ప్రకారం హెూల్డర్స్ నంబర్లను ఇచ్చారని, అందులో ఇంటి యజమాని పేరు లేక పోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని అన్నారు. గత ప్రభుత్వం ప్రజలను విస్మరించి పనిచేయడం వల్ల గత ఎన్నికల్లో బీఆ ర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం హెూల్డర్స్ కాకుండా ఇంటి యజ మాని పేరుతో ఇంటి నంబర్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆరూరి కుమార్, చెవుల శ్రీని వాస్, రంగరాజు విజయ, కొల్లోజు రమేష్, సంగీత, రేణుక, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాల అనుమతిపై 'పెద్ది' హర్షం..

నవతెలంగాణ-నర్సంపేట



నర్సంపేటలో వైద్య కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం పట్ల మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం పెద్ది మాట్లాడుతూ కిందటి బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో 8 వైద్య కళాశాలను మంజూరు చేయగా ఇందులో 5 కళాశాలలను ఇప్పటి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని తెలిపారు. ఇటీవల వైద్యా శాఖ ప్రత్యేకాధికారి డాక్టర్ విమలా థామస్ కమిటీ సందర్శించిన తదుపరి కళాశాల ఏర్పాటుకు అనుకూలంగా నివేదిక ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. నాడు రూపొందించిన డీపీఆర్ ఆధారంగా భవన సముదాయాలకు, ఇతర మౌళిక వసతులకు రూ.183 కోట్ల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఈ యేడాది నుంచే కళాశాలను నిర్వహించాల్సి ఉందన్నారు. 100 ఎంబీబీఎస్ సీట్ల సామార్థ్యం కలిగిన కళాశాలకు 50 సీట్లకు మాత్రమే అనుమతి ఇవ్వడం సరైంది కాదన్నారు. దీనివల్ల భవిష్యత్‌లో పీజీ కళాశాల అనుమతి రావడానికి సమస్యలు ఉత్పన్నమైయ్యే అవకాశం ఉందన్నారు.వెంటనే వైద్యారోగ్య శాఖ మంత్రి పరిశీలించి అన్ని సీట్లకు అడ్మిషన్‌లను ఇవ్వడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



అనధికార నిర్మాణాల తొలగింపు

నవతెలంగాణ-వరంగల్

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ పరిధి 2వ డివిజన్ గుండ్ల సింగారం ప్రాంతంలో అనధి, కారికంగా నిర్మించిన మొదటి, రెండవ అంతస్తు భవన కట్టడాలను బల్దియా పట్ట ణ ప్రణాళిక అధికారులచే బుధవారం తొలగించారు. ఈ సందర్భంగా సిటీ ప్లానర్ వెంకన్న మాట్లాడు తూ టీఎస్ బీపాస్ అనుమతి పొంది నిర్మాణాలను ఎలాంటి డివియేషన్ లేకుండా మంజూరైన ప్లాన్ ప్రకారం నిర్మించు కోవాలని అన్నారు. అనుమతి లేకుండా అనధికారికంగా కట్టడాలు, స్థలాలను అక్రమించుకుని నిర్మాణాలు చేస్తే వాటిని కూల్చ డంతో పాటు మునిసిపల్ ఆక్ట్ ననుసరించి కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. బల్దియా ఏసీపీ ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసర్ కు ఘన సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఏబి తండా గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా భాధ్యతలు తీసుకున్న ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ ను బుధవారం తండా నాయకులు,స్థానిక ప్రజలు ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ ను శాలువా తో సన్మానం చేసి అభినందనలు తెలిపారు.అనంతరం వారు తండా అభివద్ధికి మీ వంతు కషి,సహకారాలు మాకు వుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ పాక శ్రీనివాస్,పర్వత గిరి పంచాయతీ కార్యదర్శి రఘు, స్థానిక నాయకులు మాలోతు గోపి నాయక్, గుగులోత్ కిషన్ నాయక్ రవి,రమేష్, జాటోతు బద్రు నాయక్, మోహన్, వాల్యా,మోహన్,రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి

నవతెలంగాణ-వరంగల్





బట్టల షాపులో పనిచేస్తున్న గుమస్తాలకు రూ. 26 వేల కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. వరంగల్ బట్టల వర్తక సంఘం అధ్యక్షులు గుండా నమశ్శివాయ కి బట్టల గుమాస్తాల సంఘం ఆధ్వ ర్యంలో ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని, బుధవారం సమ్మె నోటీసు అందజేశారు.ఈ కార్యక్రమానికి సీఐ టీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వివిధ బట్టల షాపులలో పనిచేస్తున్న గుమాస్తా కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ గుర్తింపు కార్డులు, పని భద్రత లేక అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న పరిస్థితి ఉందన్నారు. మహిళా గుమస్తా కార్మికులకు సౌక ర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితి ఉందన్నారు.అతి తక్కువ జీతాలతో యా జమాన్యం పనిచేయుచుకుంటున్నారన్నారు. కేంద్రం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎంతో పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ యా జమానులకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను తిరగదోడుతూ నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ, గుమాస్తా కార్మికులు కొనలేని స్థితిలో దుర్భరమైన జీవితాలు గడిస్తున్నారని అన్నారు. కార్మికుల పొట్టలు కొట్టే విధంగా శ్రమను దోచుకునే విధంగా మోడీ విధానాలు ఉన్నాయని అన్నారు. మోడీ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా కార్మిక సమ్మె గ్రామీణ బంధు జరగబోతుందని అన్నారు. వివిధ షాపుల లో పనిచేస్తున్న గుమాస్తాలందరూ తమ హక్కుల సాధన కోసం కనీస వేతనాలు, ఎనిమిది గంటల పని దినాలు అమలు కావాడం కోసం సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో బట్టల షాపు గుమాస్తాల సంఘం నాయకులు పెండెం కుమార స్వామి, రాజు, రాధిక, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 16న దేశవ్యాప్త సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరణ

దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న ఆల్ ఇండియా సమ్మెలో కార్మికులు, రైతులు, ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని, సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి టీ ఉప్పలయ్య, జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏల్పుల ధర్మరాజు, ఐఎన్ టీయూసీ వరంగల్ జిల్లా కార్యదర్శి పుల్లా రమేష్, హను మకొండ జిల్లా టీఎంఈ డబ్ల్యు ఏ కార్యదర్శి మున్నంగి రఘు, బీఆర్ టీయూ నాయకులు ఆదాం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్(సీఐటీ యూ) అధ్యక్షులు బరుపట్ల మహేష్, నవనీత, యాస బాబు, మారపాక అనిల్, నరేష్, రాజారపు భాస్కర్, బొట్ల రమేష్, ఏకు సుధాకర్, ఐఎన్టీయూ సీ నాయకులు గజ్జల లింగమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ మున్సి పల్ పారిశుధ్య కార్మికులకు రూ. 26 వేలు అమ లు, ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్నట్లుగా రూ. 24 వేలు కనీస వేతనం వెంటనే అమలు చేయాలన్నారు. మున్సి పల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి,స్వచ్ఛ ఆటో కార్మికులను మున్సిపల్ కార్మికులకు గుర్తించి, ఐడి నెంబర్లు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించా లని, మలేరియా కార్మికులు, హార్టికల్చర్ కార్మికులు మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్లుగా రూ. 16600 అమలు చేయాలని,మరణించిన మున్సిపల్ పారిశుధ్య కార్మిక కుటుంబానికి, ఐదు లక్షల ఎక్స్ గ్రేషియ ప్రకటించాలని,ప్రమాదంలో చనిపోయిన కార్మిక కుటుంబానికి రూ. 25 లక్షల ఇన్సూరెన్స్ ప్రకటించాలని అన్నారు. మరణించిన పారిశుధ్య కార్మిక కుటుంబానికి వెంటనే ఉద్యోగం ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని అన్నారు.కేంద్ర కార్మిక చట్టాలను రక్షించాలని,8 గంటల పని దినాన్ని రక్షించాలని అన్నారు.

నర్సంపేట : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 16న చేపడుతున్న సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య కోరారు. బుధవారం మండలంలోని ఇటుకాలపెల్లి గ్రామంలో సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కరత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ పదేండ్ల బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు పూర్తిగా దెబ్బతి పేదరికం పెరిగిపోయిందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో నిర్మించుకొన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. బ్యాంకింగ్, ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, రైల్వే, బొగ్గు తదితర సంస్థలను ప్రయివేటు పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించి సంపదను దోచిపెట్టిందని విమర్శించారు. కార్మికుల కోసం పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను నిర్వీర్యం చేసేందుకు ఒకే గొడుగు కిందకు తీసుచ్చిందని తెలిపారు.ఎనిమిది గంటల పనిదినాలను 12 గంటలకు పెంచేసి చట్టం తీసుకొచ్చి శ్రమ దోపిడికి ఊతం ఇచ్చిందన్నారు. ఉపాధి హామీ చట్టంతో గ్రామీణ కూలీలకు పనిదినాలను కల్పించడానికి రూ.ఒక లక్ష 60 కోట్ల బడ్జెట్‌ను కాస్తా రూ.60 వేల కోట్లకు కుదించేసి పనిదినాలను కోత విధించిందన్నారు. కేటాయించిన నిధుల్లో మెటీరియల్ కాంపోనెంట్ కింద కాంట్రాక్టర్‌లకు వర్తింపజేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించడం శోచనీయమన్నారు.ఫలితంగా గ్రామీణ కూలీలకు ఉపాధి లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.మరో వైపు నల్లా చట్టాలను తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేటర్‌లకు అప్పగించేందుకు సుమగణం చేసిందన్నారు. ఈ విధానాలను పక్కవారి పట్టించేందుకు ప్రజల్లో మూడ విశ్వాసాలను పెంచడానికి మతతత్వ విధానాలను పెంచడం కోసం ప్రయత్నిస్తుందని దుయ్యపట్టారు. ఇలాంటి విధానాలను ప్రజలు తిప్పికొట్టేందకు ఈ నెల 16న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యకాస మండల బాధ్యులు బస్కె మొగిళి, పెండ్యాల సారయ్య, సారంగం, దేసిన రాములు, రైతు సంఘం నాయకులు ఎస్కే. అన్వర్, జన్ను సారంగం, జన్ను మల్లేశం, సాంబయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు చర్యలు

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

పరకాల ఎమ్మెల్యే రేవూరితో కలసి సమీక్ష

నవతెలంగాణ-వరంగల్



కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో స్థానిక యువ తకు ఉద్యోగ అవకాశాల కల్పనకు చర్యలు తీసుకొ వాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికా రులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి కలెక్టర్,కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనపై సమీ క్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో సంబంధిత కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్ప నలో స్థానిక యువతకే ఉద్యోగ అవకాశాలలో ప్రాధాన్యత కల్పింస్తి వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నరసింహమూర్తి, పరిశ్ర మల మౌలిక సదుపాయాల జోనల్ మేనేజర్ సంతోష్, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి మాధ వి, జిల్లా కార్మిక సంక్షేమ అధికారి రమేష్ బాబు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సుభాష్, గణేష్ ఈకోటెక్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజల జీవనోపాధిపై మోడీ అనాగరిక దాడులు

16న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు

నవతెలంగాణ-కాశిబుగ్గ



ప్రజల జీవనోపాధిపై ప్రధాని నరేంద్ర మోడీ అనాగరిక దాడులు చేస్తున్నారని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు అన్నారు. బుధవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద ఈనెల 16న జరుగుతున్న దేశవ్యాప్త కార్మిక సమ్మె గోడపత్రికను కార్మిక సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా సిఐటియు, ఏఐటీయూసీ, ఏఐఎన్టియుసి, ఐ ఎన్ టి యు వరంగల్ జిల్లా ప్రతినిధులు ముక్కెర రామస్వామి, గన్నారపు రమేష్, పుల్ల రమేష్, గంగుల దయాకర్ లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు నిరసనగా ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 36 సార్లు సమ్మె జరిగిన మోడీ ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవడం లేదన్నారు. ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నేడు (గురువారం) కాశిబుగ్గలోని డీసెంట్ ఫంక్షన్ హాల్ లో కార్మిక సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏ ఐ టి యు సి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రధాన కార్యదర్శి దామెర కష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఎండి యాకూబ్, కమలాకర్, రాజమల్లు, రాములు, శాంతి, సరోజన,, పోచమ్మ, రాజేష్, దాసు, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ ఉత్సవ కమిటీ చైర్మెన్‌గా భూక్య గోపాల్ నాయక్

నవతెలంగాణ - చెన్నారావుపేట



నియోజకవర్గ సేవాలాల్ ఉత్సవ నూతన కమిటీ చైర్మన్ గా చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి గా అజ్మీరా శంకర్ నాయక్ నియామకం అయ్యారు. ఈ మేరకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, గోపాల్ నాయక్ కు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో చైర్మన్ గా నియమించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి,గిరిజన సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బురహాన్‌పల్లి పాఠశాలలో కిడ్నాపర్ల హల్‌చల్

నవతెలంగాణ - రాయపర్తి



పాఠశాల విద్యార్థులను కిడ్నాప్ చేయడానికి యత్నించిన ఘటన మంగళ వారం మండలంలో బురహాన్ పల్లి గ్రామంలో వెలుగు జేసింది. వివరాల్లోకి వెళితే విద్యా ర్థులు తెలిపిన వివరాల మేరకు ఉదయం 9 గంటలకు విద్యార్థులు పాఠశాలకు వెళు తుండగా త్రీ వీలర్ ఆటోలో ముగ్గురు బురక వేసుకున్న మహిళలు, ఒక్క వ్యక్తి తమను పదేపదే చూశారని మరికొంతసేపటికి వారు పాఠశాల లోపలికి వచ్చి పిల్లలు ఇక్కడే ఉన్నారని అనడంతో క్షణకాలంలో కిడ్నాపర్లను పసిగట్టిన విద్యార్థులు క్లాస్ రూమ్ లోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. విద్యార్థులు భయాందోళనకు గురై గట్టిగా అరిచారు. కొన్ని నిమిషాల్లో గ్రామ పంచాయతీ సిబ్బంది యాకమ్మ అనే మహిళ పాఠశాల లోపలికి వచ్చిందని తర్వాత తాము తరగతి గది తలుపులు తీశామని విద్యార్థులు తెలిపారు. స్థానికుల సమాచారంతో పాఠశాలకు పోలీసులు వచ్చారు. తదుపరి ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి, హెడ్ కానిస్టేబుల్ సురేష్ విద్యార్థులతో మాట్లాడుతూ అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తెలియని వ్యక్తుల వాహనాలను ఎక్కవద్దని అవసరమైతే 100 నెంబరుకు ఫోన్ చేయాలని హితబోధ చేశారు.

ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల భద్రత నిలయాలు

నోముల రంగయ్య (ఎంఈఓ)



ఉపాధ్యాయులు పాఠశాల టైం టేబుల్ కంటే ఉదయం అర్ధగంట ముందే పాఠశాలకు రావాలని ఆదేశాలు జారీ చేశాము. పాఠశాల పరిసరాల్లో అపరిచితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు, విద్యాశాఖ ఉన్నతాధికారులకు సమాచారం అందించాలి. తల్లిదండ్రులు సైతం పిల్లలను పాఠశాలకు పంపించే సమయంలో తోడుగా వస్తే బాగుంటుంది. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన పడవలసిన అవసరం లేదు పాఠశాలలో విద్యార్థులకు భద్రత తప్పకుండా ఉంటుంది. మండలంలో ప్రతి పాఠశాలను ప్రతిరోజు నోడల్ ఆఫీసర్స్, ప్రత్యేక అధికారులు విజిట్ చేయడం జరుగుతుంది.

హాలో.. హాల్లో..

మేడారంలో పనిచేయని కమ్యూనికేషన్ సిస్టమ్

ప్రజల ఇబ్బందులు , త్వరలో వైఫై సేవలు..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :

మేడారం జాతర పరిసర ప్రాంతాల్లో కమ్యూనికేషన్ సిస్టమ్ పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బిఎస్ఎన్ఎల్, ఎయిర్‌టెల్, జియో నెట్‌వర్క్‌ను ప్రారంభించినా, పరిసర ప్రాంతాల్లో నెట్‌వర్క్ సిగ్నల్స్ అందడం లేదు. జాతర ఫిబ్రవరి 21వ తేదీన ప్రారంభం కానుండగా, అత్యధికంగా ప్రజలు ప్రైవేటు వాహనాల్లో ముందుగానే మేడారాన్ని సందిర్శించి మొక్కులు సమర్పించుకొని వెళ్తున్నారు. బుధవారం 'నవతెలంగాణ' మేడారం సందర్శించిన సందర్భాల్లో స్మార్ట్ ఫోన్స్ పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికే 4 పర్మినెంట్ పాయింట్స్‌లో బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌ను అందిస్తూనే వుండగా, అదనంగా 9 పాయింట్లలో గద్దెలు, జంపన్నవాగు వద్ద నెట్‌వర్క్‌ను గత మూ డ్రోజుల క్రితం ప్రారంభించింది. జిల్లా అధికార యంత్రాంగం బిఎస్ఎన్ఎల్‌కు చెల్లించాల్సిన నిధులను చెల్లించిన వెంటనే వైఫై సేవలను అందించడానికి బిఎస్ఎన్ఎల్ అధికార యంత్రాంగం సన్నద్ధంగా వుంది.

జాతరకు 13 రోజుల ముందే పెద్ద ఎత్తున ప్రజలు ముఖ్యంగా నగరవాసులు మేడారం తరలివస్తున్నారు. గత 10-15 రోజులుగా ప్రజలు పెద్ద ఎత్తున జాతరకు ముందే సమ్మక్క, సారలమ్మలకు మొక్కులు తీర్చుకుంటున్నారు. జాతర సందర్భంలో పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుండడంతో సమస్యలు తలెత్తుతాయని భావించి ప్రజలు ముందస్తు ప్రయాణానికి సిద్ధమయ్యారు. మేడారంలో ఆర్టీసి బస్టాండ్‌ను ప్రారంభించడంతో బస్సులు నేరుగా మేడారం వెళ్తున్నాయి. ఈ క్రమంలో మేడారం వెళ్లిన వారికి సెల్‌ఫోన్ నెట్‌వర్క్ సిగ్నల్స్ కలవక తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. మేడారం పరిసర ప్రాంతాల్లో బిఎస్ఎన్ఎల్‌తోపాటు ఎయిర్‌టెల్, జియో నెట్‌వర్క్ వుంది. ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తుండడంతో నెట్‌వర్క్‌లో అంతరాయం ఏర్పడుతుంది.

కమ్యూనికేషనే ముఖ్యం..

మేడారం జాతరను విజయవంతం చేయాలంటే అధికార యంత్రాంగానికి కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లో అంతరాయం లేకపోతేనే సాధ్యమవుతుంది. ప్రత్యామ్నాయ నెట్‌వర్క్‌ను సైతం ఏర్పాటు చేసుకోవాల్సి వుంటుంది. బిఎస్ఎన్ఎల్, ఎయిర్‌టెల్, జియో నెట్‌వర్క్‌కు సంబంధించి అంతరాయం లేని సేవలందితేనే అధికారులకు క్షేత్రస్థాయిలో వున్న సమస్యలపై ఎప్పటికప్పుడు ఫిర్యాదులు చేయడానికి, సమస్యలు దృష్టికి తీసుకురావడానికి అవకాశం వుంటుంది. అంతేకాకుండా రెడ్డిగూడెం కేంద్రంగా మీడియా సంస్థలు వార్తలను పంపించాలనుకున్నా నెట్‌వర్క్‌లో అంతరాయం వుండకూడదు. ఇందుకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని చర్యలు తీసుకోవాల్సి వుంది. జాతరకు ముందే ప్రజలు పెద్ద ఎత్తున వస్తున్నందునా ఇప్పుడే సిగ్నల్స్ అందక మేడారం పరిసర ప్రాంతాల్లో స్మార్ట్ ఫోన్‌లు పనిచేయడం లేదు. దీంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముందుగా అధికారులు కమ్యూనికేషన్ వ్యవస్థలో అంతరాయాలు లేకుండా చూడాలని కోరుతున్నారు.

4 ప్రాంతాల్లో శాశ్వత బిఎస్ఎన్ఎల్ టవర్స్

బిఎస్ఎన్ఎల్‌కు సంబంధించి మేడారంలోని ఇంగ్లీషు మీడియం స్కూల్, నార్లాపూర్, వెంగళాపూర్, ప్రాజెక్టునగర్‌లలో శాశ్వత టవర్లున్నాయి. ఇవి కాకుండా మరో 9 అదనంగా తాత్కలిక టవర్లను ఏర్పాటు చేస్తున్నారు. మేడారంలో గద్దెలు, జంపన్నవాగు, రెడ్డిగూడెం, ఐటిడిఎ గెస్ట్ హౌజ్, ఊరట్టం, ములుగు గట్టమ్మ, ఆర్టీసి బస్టాండ్, కొత్తూరు, చిలుకలగుట్టల వద్ద తాత్కాలిక టవర్లను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే గద్దెలు, జంపన్నవాగు వద్ద బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సర్వీసును ప్రారంభించారు. రెడ్డిగూడెం వద్ద బిఎస్ఎన్ఎల్ తాత్కాలిక కార్యాలయానికి మెటీరియల్ పూర్తిస్థాయిలో చేరుకుంది. త్వరలోనే మిగతా పాయింట్లలో టవర్లను ఏర్పాటు చేసి సర్వీస్‌ను ప్రారంభించనున్నట్లు బిఎస్ఎన్ఎల్ అధికారులు చెబుతున్నారు.



త్వరలో వైఫై సేవలు..

మేడారం జాతర పరిసర ప్రాంతాల్లో త్వరలోనే బిఎస్ఎన్ఎల్ వైఫై సేవలందించడానికి సన్నద్ధమవుతుంది. ములుగు జిల్లా అధికార యంత్రాంగం ఇందుకు సంబంధించిన నగదును చెల్లించిన వెంటనే మూడు, నాలుగు రోజుల్లో వైఫై సేవలందించడానికి బిఎస్ఎన్ఎల్ అధికారులు సమాయత్తమవుతున్నారు. వైఫై సేవలను ఒక్కో పాయింట్ నుండి 100 మీటర్ల దూరం వరకు వినియోగించుకునే అవకాశముంటుంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
గురువారం ఫిబ్రవరి 08, 2024 www.navatelangana.com

యువత క్రీడల్లో రాణించాలి : ఎస్సై దేవేందర్

నవతెలంగాణ - శాయంపేట



యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎస్సై దేవేందర్ అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన పెయింటింగ్ ఆర్టిస్ట్ గాజుల మొగిలి శాయంపేట గ్రామానికి చెందిన 21 మంది వాలీబాల్ క్రీడాకారులకు పదివేల రూపాయలతో టీషర్ట్స్, లోయర్స్ కొనుగోలు చేసి బుధవారం ఎస్ఐ దేవేందర్ చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై దేవేందర్ మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో పయనిస్తూ గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాక్షించారు. సమాజ సేవకు పాటుపడాలన్నారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందనీ అన్నారు. దాతల సహాయంతో క్రీడాకారులకు టీషర్ట్స్ అందించిన ఆర్టిస్టు మొగిలిని ఎస్ఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను స్వాగతించాలి

హనుమకొండ డి డబ్ల్యూ ఓ కె. మధురిమ

నవతెలంగాణ-సుబేదారి



ఆడపిల్లలను స్వాగతించాలని హనుమకొండ డి డబ్ల్యూ ఓ కె. మధురిమ అన్నారు. బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ హనుమకొండ అర్బన్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రం పరిధిలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమమును డి డబ్ల్యూ ఓ. కె.మధురిమ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆడపిల్లలను స్వాగతించాలని ఆడపిల్లలు కన్నా తల్లిదండ్రులు రాజ్ కుమార్, వరలక్ష్మి, పాప నానమ్మ లక్ష్మి, వెంకటేశ్వర్లు లకు శుభాకాంక్షలు తెలియజేసినారు. సుకన్య సమద్ధి యోజన పథకం కింద పాపకు డబ్బులు పొదుపు చేయాలని సూచించారు. తల్లిని మంచి పోషకహారము తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ టి.కవిత,వనజదేవి.రాజ్యలక్ష్మీ డి. హెచ్.ఈ.డబ్ల్య్. స్వర్ణలత , అంగన్వాడీ టీచర్స్ రజియా, సరస్వతి, సంధ్య, స్వరూప,అనవరబీ, రమాదేవి, ఆయా మల్లమ్మ,తల్లులు పాల్గొన్నారు.



ఎస్ఎస్సీలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి : ఏవో

నవతెలంగాణ - శాయంపేట

ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఏవో గంగజమున అన్నారు. మండలంలోని గోవిందాపూర్ గ్రామ శివారులోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రీ ఫైనల్ పరీక్షలను ఆమె సందర్శించి పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేలా ఉదయం, సాయంత్రం ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. మండల స్పెషల్ ఆఫీసర్లకు ప్రీ ఫైనల్ పరీక్షల పర్యవేక్షణకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ - గీసుగొండ



మండలంలోని మరియాపురం గ్రామానికి చెందిన అడేపు లక్ష్మి ఇటీవలకాలంలో అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా అవిషయాన్ని తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి తాను అందుబాటులో లేకపోవడంతో అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా మర్రెడ్డి మాట్లాడుతూ అధైర్య పడొద్దని కిషోర్ రెడ్డి అన్నివిధాల మీకు అండగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కూసం రమేష్,సాయిలు ప్రభాకర్, మండల కాంగ్రెస్ నాయకులు కొమ్ము శ్రీకాంత్, క్రాంతి, మదాసి రాంబాబు, పెంటారెడ్డిజోజిరెడ్డి, తిరుమలరెడ్డి, దిలీప్ రెడ్డి, బిట్ల శివ, మోహన్ పాల్గొన్నారు.

అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

మార్చి ఎనిమిది అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా సాధికారత రంగాలలో కషిచేస్తున్న మహిళలను రాష్ట్ర స్థాయిలో సన్మానించుటకుగాను అర్హులైన మహిళల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయో వద్ధుల శాఖ సంక్షేమ అధికారి కే మధురిమ తెలిపారు. మహిళల సాంఘిక, ఆర్థిక, సాధికారత రంగాలలో అసాధారణ పరిస్థితులలో విశేష కషి చేసిన మహిళలు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని, దరఖాస్తులు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, జి1 బ్లాక్, కలెక్టరేట్, సుబేదారి, హనుమకొండ లో ఈ నెల(17) పదిహేడవ తేదీ ఐదు గంటలలోపు అందచేయాలని, పూర్తి వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని డిడబ్ల్యూవో మధురిమ తెలిపారు.



షిరిడికి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - ఆత్మకూరు

మండల లోని కాంగ్రెస్ నాయకులు పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గెలుపును షిరిడి సాయిబాబా సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, జిల్లా నాయకులు రేవూరి జితేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్, కార్యదర్శి అలువాల రవి తదితరులు బయలుదేరి వెళ్లారు.

డాక్టరేట్ పట్టా సాధించిన సంజీవ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



కాకతీయ విశ్వవిద్యాలయ టూరిజం మానేజ్మెంట్ పరిశోధకుడు బొల్లారం సంజీవ కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరట్ ప్రకటించారు, డాక్టర్ బొల్లారం సంజీవ ఇంపాక్ట్ అఫ్ టూరిజం ఆన్ సోషియ ఎకనామిక్ డెవలప్మెంట్ ఇన్ ఇండియాఎ స్టడీ అఫ్ నార్త్ తెలంగాణా అనే అంశం పై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య టి.దయాకర్ రావు పర్యవేక్షణలో పూర్తీ చేసారు, డాక్టర్ బొల్లారం సంజీవను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్ కుమార్

నవతెలంగాణ-హన్మకొండ

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ ఏసీపీ అన్నారు.బుధవారం మట్టేవాడ పోలీస స్టేషన్ పరిధిలోని లాల్ బహదూర్ కళాశాలలో నిర్వహించిన " సైబర్ జాగ్రోక్త దివాస్" కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలు, సైబర్ చట్టాలు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలకు గురి కాకుండా ముందుగానే గుర్తించాలని, మొబైల్ ఫోన్కువచ్చే మెసేజ్ లకు స్పందించకుండా అప్రమంతంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో మాట్టేవాడ ఇన్స్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎల్. బి కాలేజీ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

నాలాలు కబ్జా చేసిన వారిని ఉపేక్షించేది లేదు

వరదలతో ప్రజలు ఆర్థికంగా,మానసికంగా నష్టపోతున్నారు

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



నగరంలో నాళాలు కబ్జా చేసిన వారిని ఉపేక్షించేది లేదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. అభివద్ధి పనుల్లో భాగంగా బుధవారం హన్మకొండ నయీమ్నగర్ నాలా, బ్రిడ్జ్ పనులను ఆయన, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మేయర్ గుండు సుధారాణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నయాంనగర్ నాలాకు 70.58 లక్షల నిధులు, నయీమ్ నగర్ బ్రిడ్జికి 15 కోట్ల నిధులతో అభివద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. నగరంలోని నాళాలను కుంటలను చెరువులను కబ్జా చేయడం వల్ల చిన్న చినుకు పడిన నగరం మునిగిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు నగర ప్రజలకు హామీ ఇచ్చిన విధంగానే నాలా పనులు పూర్తిచేసి హనుమకొండ నగరాన్ని వరద రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు పనులు ప్రారంభించామని తెలిపారు. నగరంలో వరదలు రావడం వల్ల ప్రజలు ఆర్థికంగా మానసికంగా దెబ్బతిని అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నాళాలు కబ్జా చేసిన వారిని ఉపేక్షించేది లేదు ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా పనులు ఆపేది లేదన్నారు. బీఆర్ఎస్ పది సంవత్సరంలో అధికారంలో ఉండి కూడా వరదలకు ఒక శాశ్వత పరిష్కారం చూపలేకపోయారన్నారు. వరదల సమస్యని సీఎం రేవంత్ రెడ్డి దష్టికి తీసుకెళ్ళిన వెంటనే స్పందించి నిధులు కేటాయించారని తెలిపారు. ప్రజా శ్రేయస్సు కోసం చేస్తున్న పనికి ప్రజలందరూ సహకరించి విజయవంతంగా పనులు పూర్తి అయ్యేందుకు కషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, పోతుల శ్రీమాన్, తోట వెంకన్న, రవీందర్ యాదవ్, సయ్యద్ రజాలి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐలి చంద్రమోహన్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సంపత్ సరళ యాదవ్, కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, యూత్ కాంగ్రెస్ నాయకులు సుమన్ గౌడ్, డీఈ లు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి రెజ్లింగ్ లో విజయకేతనం ఎగురవేయాలి

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ - హన్మకొండ



భారతదేశ సంస్కతి, సాంప్రదాయానికి ప్రతీకైనా రెజ్లింగ్ క్రీడలో జాతీయస్థాయిలో తెలంగాణ కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేయాలని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో బుధవారం తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అండర్ -15, అండర్-20 రెజ్లింగ్ చాంపియన్ షిప్ ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు సోదర స్నేహ భావానికి చిహ్నం అన్నారు. క్రీడల్లో భాగస్వాములైన యువత అన్ని రంగాల్లో రాణించే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ అడ్హక్ కమిటీ, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారం రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్రీడాకారులకు ఉచితంగా భోజన వసతి సౌకర్యం కల్పించడమే కాకుండా ఏ విధమైన ఎంట్రీ ఫీజు లేకుండా ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ భారత త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగరవేస్తున్న క్రీడ రెజ్లింగ్ అన్నారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు ఈనెల 11 నుండి మధ్యప్రదేశ్ రాష్ట్రంలో నుండి గ్వాలియర్ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి పోటీలను అతిథులు లాంఛనంగా ప్రారంభించారు. అతిథులను రాష్ట్ర రెజ్లింగ్ సంఘం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో శాట్స్ పరిశీలకులు , డివైఎస్వో జి.అశోక్ కుమార్, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ వరద రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సారంగపాణి, వరంగల్ జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి బి.కైలాసం యాదవ్, వివిధ జిల్లాల రెజ్లింగ్ సంఘాల బాధ్యులు ఎస్.రాజ్ కుమార్, జైపాల్, షేక్ రియాజ్, కాశీ హుస్సేన్, బి.సాయిలు, టి.శ్రీనివాస్, రవిలు పాల్గొన్నారు.

అగ్రంపహాడ్ జాతరకు సీపీని ఆహ్వానం

నవతెలంగాణ - ఆత్మకూరు



ఈనెల 21 తేదీ నుండి 24 తేదీ వరకు ఆత్మకూరు మండలంలోని అగ్రంపహాడ్ లో నిర్వహించబడే సమ్మక్క సారక్క జాతరకు రావాలని కోరుతూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఆలయ పూజారులు,అధికారులు ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాతర ఏర్పాట్ల తోపాటు జాతరకు సంబంధించిన పోలీస్ బందోబస్తు పై పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీసు, ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అమ్మ వాళ్ళని దర్శించుకునే భక్తులకు ఇలాంటి ఇబ్బందులకు గురికాకుండా తీసుకోవాల్సిన ఏర్పాట్ల పై దష్టి సారించాల్సిందిగా పోలీస్ కమిషనర్ సూచించారు. పోలీస్ కమిషనర్ ఆహ్వానించిన వారిలో ఆత్మకూర్ ఇన్స్పెక్టర్ రవి రాజ్, ఆలయ అధికారి శేషగిరి, పూజారులు సాంబశివ రావు, వెంకన్న, సారంగపాణి,భాస్కర్, విశ్వనాథ్, స్థానిక నాయకులు రమేష్, స్వామి పాల్గొన్నారు.

ఘనంగా రమబాయి జయంతి వేడుకలు

నవతెలంగాణ - ఆత్మకూరు.



బుధవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో రమబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల తో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ వాది బహుజన ఉద్యమకారులు పెరుమాండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ఎవరైనా" త్యాగశీలి" ఉన్నారా? అంటే ఆ "త్యాగశీలి రమాబాయి "మాత్రమే. తన జీవితాన్ని బాబా సాహెబ్ అంబేద్కర్ చదువులకే ధార పోశారు. ఎలాంటి స్వార్థం చూసుకొని" నిస్వార్థ పరురాలు"" నిరాడంబర జీవి" మన మాత రమాబాయి అన్నారు. తన కుమారులు చనిపోయిననూ తను రక్తలేమి జబ్బుతో తల్లడిల్లుకుంటూ తన భర్త అంబేద్కర్ చదువులకు ఎలాంటి ఆటంకం కలిగించని సహనశీలి అన్నారు. ఈ కార్యక్రమంలో అలువాల రవి కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి ,పరికిరాల వాసు ఆత్మకూరు మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ మండల నాయకులు ,పెండ్యాల బిక్షపతి రత్నవిశ్వ సమాజ నిర్మాణ సంఘం వ్యవస్థాపకులు, కొమ్ము చిన్ని ,పొగాకుల రాములు, పొగాకుల రాజు ,కోకిల రవీందర్, నజీర్ మహమ్మద్ ,డాక్టర్ బి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

విషపు ఎరతో కత్తెర పురుగును అరికట్టవచ్చు

జిల్లా వ్యవసాయ అధికారి డి ఉష

నవతెలంగాణ-గీసుగొండ



తవుడు,బెల్లం, థయోడికార్బ్ ఈ మూడు మిశ్రమాలతో విషపు ఎరను తయారు చేసి మొక్కజోన్నలో కత్తెర పురుగును అరి కట్టవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి డి ఉష అన్నారు.వరంగల్ మహానగర పరిధిలోని ధర్మారం గ్రామంలో,గీసుగొండ మండలకేంద్రంలో జిల్లా వ్యవసాయ అధికారులతో రైతులకు పలు పంటల యాజమాన్యంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిన జిల్లా వ్యవసాయ అధికారులు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి డి ఉష మాట్లాడుతూ10కిలోల తవుడు 2కిలోల బెల్లాన్ని రెండు నుంచి మూడు లీటర్ల నీటిలో కరిగించి, 24 గంటలు పులియపెట్టిన తర్వాత 100 గ్రాముల థయోడికార్బ్ కలిపి విషపు ఎరను తయారు చేసి మొక్కజొన్న మొగిలిలో పడేలా పిచికారి చేస్తే కత్తెర పురుగు అరికట్టవచ్చని అనే తెలిపారు. వేరు శెనగ ఆకు ముడుత పురుగుకు నివారణకు క్లోరో ఫైరిపాస్ 500 మిల్లీలీటర్లు లేదా ఎసిఫేట్ 300 గ్రాములు 200 నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలని ఆమె అన్నారు. వరిలో కాండం తొలిచే పురుగుల నివారణ కోసం ఎకరానికి 8 లింగాకర్షణ మార్చుకోవాలని అన్నారు. వరిలో జింకు లోపం కనిపిస్తే దాని నివారణ కోసం 2గ్రాములు జింకుసల్ఫెట్ లీటర్ నీటిలో కలిపి 5 రోజుల వ్యవధిలో రెండు మూడు సార్లు పిచికారి చేయటంతో జింకులోపాన్ని అరికట్టవచ్చని ఆమె అన్న అన్నారు.ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ ఎస్ఎఫ్ఎస్-ఎమ్, వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి పి సారంగం, వ్యవసాయ విస్తరణాధికారి కావ్యరైతులు తదితరులు పాల్గొన్నారు.



స్నేహానికి కేరాఫ్..

రాయపర్తి పాఠశాల పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ - రాయపర్తి

రాయపర్తి జెడ్పీఎస్ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థులు స్నేహానికి కేరాఫ్ గా నిలుస్తున్నారు. పాఠశాలలో ఏ సంవత్సరంలో చదివిన విద్యార్థులైన వారు ఒక గ్రూపుగా ఏర్పడి వారి ఎస్ఎస్సి బ్యాచ్ లో ఎవరికి ఎంతటి ఆపద వచ్చిన ఆదుకుంటూ ఆపద్బాంధవుల నిలుస్తున్నారు. 1997 - 1998 సంవత్సరంలో ఎస్ఎస్సి బ్యాచ్ లోని ఒక మిత్రుడు మచ్చ అశోక్ అనారోగ్య సమస్యతో పక్షవాతానికి నిస్సహాయ స్థితిలో ఉన్నాడు. కుటుంబం గడవడమే దినదిన గడ్డంగా ఉన్న పరిస్థితుల్లో వారి తండ్రి మద్ది రాములు అనారోగ్య సమస్యతో అకాల మరణం చెందాడు. దాంతో అశోక్ కుటుంబ పరిస్థితి వర్ణనాతీతంగా తయారైంది. దాంతో పదవ తరగతి స్నేహితులు ఒక్కటై తలా కొంత డబ్బులు వేసుకొని మంగళవారం 24 వేల రూపాయలను అశోక్ కు అందించారు. స్నేహితులు చేసిన సహాయానికి అశోక్ కన్నీటి పర్యంతమయ్యారు. ఎలాంటి ఇబ్బందులు వచ్చిన తాము వెన్నంటే ఉంటామని స్నేహితులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగమళ్ళ స్వాతి, చిన్నబోయిన రవి, కర్ణాకర్ రెడ్డి, ఉపేందర్, రాజేష్, ప్రభాకర్, మోహన్, మహేందర్ రెడ్డి, స్వాతి, రాధిక, ఫెరోజ్ ఖాన్, విష్ణు, మాచర్ల ప్రభాకర్, అంకయ్య, శ్యామ్, జెరుపోతుల యాకయ్య, అంజద్ ఖాన్, యాకయ్య, రఫిక్, యాకుబ్, శంకరాచారి, అఫ్రోజ్ ఖాన్, సునిల్, పిరని యాకయ్య శ్రీను, కొండేటి రాజు, కోల రాజు, నాగుల రాంబాబు పాల్గొన్నారు.

సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా

నవతెలంగాణ-దామెర



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా దామెర గ్రామంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి కేవీ రంగాచారి గ్రామంలో జరుగుచున్న పార్శుద్ధ్య పనులను పరిశీలిస్తూ త్రాగునీటి సమస్య వీధిలైట్ల నిర్వహణ మురుగునీటి సమస్య మొదలైన సమస్యలను గ్రామంలో కలియతిరి గీ పరిశీలించారు. అనంతరం గ్రామస్తులను గ్రామ అధికారులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు పలు సమస్యలను వారి దష్టికి తీసుకురావడంతో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ సమస్యలను అధికారుల దష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, కారోబార్ బొబ్బిలి, అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘాల వివో ఏలు, గ్రామస్తులు తురిశెట్టి బిక్షపతి, పోతుల కొమ్మాలు తదితరులు పాల్గొన్నారు.

అధ్యయనం ఎప్పుడు మరవద్దు

చదవడం నేర్చుకోవడం నిత్య కత్యం కావాలి.

ఇంపాక్ట్ ఫౌండేషన్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆది నారాయణ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ

ఒక మహానుభావుడు చెప్పినట్లు ప్రతి ఒక్కరూ నిత్య విద్యార్థేనని చదవడం నేర్చుకోవడం అధ్యయనం చేయడం ఎప్పుడూ మరవద్దని అది నిత్య కత్యం కావాలని అప్పుడే వ్యక్తి పరిపూర్ణుడు అవుతాడని ఇంపాక్ట్ ఫౌండేషన్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆది నారాయణ రెడ్డి అన్నారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఇరవైనాలుగు రోజుల పాటు నిర్వహించిన అవగాహనా, భవిష్యత్తు కార్యాచరణ శిక్షణ కార్యక్రమం లో వరంగల్ పట్టణానికి చెందిన సీర్లంచ రమేష్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి విశేష స్పందన లభించిందని డాక్టర్ ఆది నారాయణ రెడ్డి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న సీర్లంచ రమేష్ మాట్లాడుతూ తాను మాదాపూర్ లోని ఐటి కంపెనీ లో అకౌంట్స్ హెడ్ గా విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా తాను ఎన్నో విషయాలను తెలుసుకోవడం, నేర్చుకోవడం చేశానన్నారు. తాను తెలుసుకున్న విషయాలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవగాహనా కల్పించి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారు భవిష్యత్తు లో ఏది సాధించాలి అనుకుంటున్నారో దానిపై అవగహన కలిపిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ గంప నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ ఎంపీ టికెట్ మాలలకే కేటాయించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ పార్లమెంట్ టికెట్ ను అన్ని రాజకీయ పార్టీలు మాలలకే కేటాయించాలని మాల మహానాడు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం రామ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం వరంగల్ తూర్పు లో జరిగిన మాల మహానాడు సమావేశంలో రామ్ కుమార్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం డి లిమిటేషన్ జరిగినప్పటి నుండి ఇప్పటివరకు మాలలకు ఏ రాజకీయ పార్టీ ప్రాధాన్యత ఇవ్వలేదని, ఈసారి జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాన పార్టీలు మాలలకు అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కూనమల్ల అనిత, సంపత్, రమేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
జనగామ
గురువారం | ఫిబ్రవరి 08, 2024 | www.navatelangana.com

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు 296 మంది హాజరు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలకు 302 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 6 గురు గైర్హాజరై 296 మంది పరీక్షలు రాసినట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి బైరు శ్రీనివాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఒకేషనల్‌కు సంబంధించి 249 మంది విద్యార్థులకు 224 మంది పరీక్ష రాశారని, 25 మంది విద్యార్థులు గైరాజరైనట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం జనరల్ విభాగంలో 169 మంది విద్యార్థులకు 4 గురు గైర్హాజరుకాగా 165 మంది పరీక్షలకు హాజరయ్యారని, ఒకేషనల్ విభాగంలో 258 మంది విద్యార్థులకు గాను 11 మంది గైరాజా 247 మంది పరీక్షలు రాసినట్లు తెలిపారు. తనతో పాటు డిఈసి సభ్యులు ఆంజనేయరాజు మోడల్ కాలేజ్ కొడకండ్ల, జూనియర్ కాలేజ్ జనగామలను సందర్శించినట్లు పేర్కొన్నారు.

డీసీసీ బ్యాంకు ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన డీసీసీ బ్యాంకును ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, చైర్మన్ మార్నేని రవీందర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకప్పుడు సహకార సంఘాలలో రైతులు భాగస్వాములు కావాలని ఎవరు ముందుకు వచ్చే ప్రయత్నం, ధైర్యం చేయలేదని దాంతో రైతులు భాగస్వాములు కాలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం సహకార సంఘలకు ప్రత్యేక బడ్జెట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసి సహకార సంఘాలను బలోపేతం చేసి రైతులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండే విధంగా సహకార సంఘాలు కృషి చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, ఎంపీపీ జోన్నగొని, హరిత సుదర్శన్ గౌడ్, వైస్ ఎంపీపీ ప్రమీల సంజీవ, ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

పకడ్బందీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలి : కలెక్టర్ శివలింగయ్య



నవతెలంగాణ-లింగాలఘనపురం

పకడ్బందీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదేశించారు.బుధవారం మండలం, నెల్లుట్ల గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య వారోత్సవాల గ్రామసభను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలను గ్రామస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల సమక్షంలో గ్రామ సభలు నిర్వహించి గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా గుర్తించి ప్రత్యేక పారిశుధ్యం కార్యాచరణ అమలు చేయడం కోసం అని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు, ఏడు రోజుల కార్యచరణ ప్రకారం విధులు నిర్వహించాలని ప్రత్యేక అధికారులను, సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ ద్వారా పనులు చేస్తున్న సిబ్బందికి నగదు చెల్లింపులకు కేవైసీ అప్డేట్ చేసుకోవాలన్నారు. ఈ విషయంలో సంబంధిత పోస్ట్ ఆఫీస్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి కేఆర్ లత, అధికారులు, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పారదర్శకంగా ఈవీఎంల తనిఖీ : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఈవీఎంల మొదటి దశ తనిఖీ పారదర్శకంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు.బుధవారం కలెక్టరేట్లోని ఈవీఎం గోదాంలో మొదటి దశ తనిఖీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇంజనీర్ల ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ మేరకు ఎఫ్ఎల్‌సి నిర్వహిస్తున్న ఇంజనీర్లు, అధికారులు, సాంకేతిక నిపుణులతో ఇప్పటి వరకు చేపట్టిన ప్రక్రియను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని పాలకుర్తి, స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గాల మొదటి దశలో 874 బ్యాలెట్ యూనిట్లు, 584 కంట్రోల్ యూనిట్లు, 861 వీవీ ప్యాట్లను అధికారులు, సాంకేతిక నిపుణులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ పాలనాధికారి రవీందర్, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ భాషా ప్రాక్టికల్స్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2004 విద్యా సంవత్సరంలో నుండి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఆంగ్లభాషలో ప్రాక్టికల్స్ ప్రవేశపెడుతున్నట్లు, అందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి బైరు శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో వివరించారు. ప్రస్తుత పరీక్షల నుండి జనరల్ స్ట్రీమ్ విద్యార్థులకు ఆంగ్ల భాషలో థియరీకి 80 మార్కులు, ప్రాక్టికల్స్ 20 మార్కులు కేటాయించినట్లు, థియరీలో 28 మార్కులకు, ప్రాక్టికల్స్‌లో 7మార్కులకు పాస్ మార్కులుగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ప్రాక్టికల్స్‌లో కమ్యూనికేటివ్ ఫంక్షన్‌కు 4 మార్కులు, జస్ట్ ఏ మినిట్‌కు 4 మార్కులు, రోల్ ప్లేకు 4మార్కులు,లిజనింగ్ కంప్రెహెన్షన్ 4 మార్కులు, రికార్డుకు 4 మార్కులు, మొత్తం 20 మార్కులు కేటాయించినట్లు వివరించారు.ఒకేషనల్ స్ట్రీమ్ విద్యార్థులకు ఆంగ్లభాషలో థియరీకి 40 మార్కులు, ప్రాక్టికల్స్ 10మార్కులు కేటాయించారని, థియరీలో 14 మార్కులకు, ప్రాక్టికల్స్‌లో 3 మార్కులు పాస్ మార్కులుగా నిర్ణయించారని, ఇందులో కమ్యూనికేటివ్ ఫంక్షన్స్‌కు 4 మార్కులు, లిజనింగ్ కంప్రెషన్కు 4 మార్కులు, రికార్డుకు రెండు మార్కులు కేటాయించినట్లు తెలిపారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖను బుధవారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా జొన్నజోని నరసింహులు గౌడ్, ఉపాధ్యక్షుడిగా మంచినీళ్ల సురేష్, ప్రధాన కార్యదర్శిగా కందారపు కనకచారి,కోశాధికారిగా గొలుసులరాజు, యూత్ అధ్యక్షుడుగా భోగం చిరంజీవిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొరంతల వీరన్న, గాలి ఐలయ్య, పరమేశ్వర్ గౌడ్, బైరి నరేష్, మంచినీళ్ల వెంకట స్వామి, రమేష్, కుమార్, కర్ణాకర్, రమేష్ యాదవ్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ధ్వజస్తాంభాన్ని తొలగించాలని వినతి



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో అతి పురాతన దేవాలయం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునర్ ప్రతిష్ఠ, శిథిలమై ఉన్న ఆలయ పూజారి ఇల్లు తొలగించాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు కలెక్టర్ శివలింగయ్య, నెల్లుట్ల గ్రామ స్పెషల్ అధికారి కేఆర్ లత, డిపిఓ అధికారులకు గ్రామస్తులు బుధవారం వినతి పత్రం అందజేశారు.

జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలి

- మాజీ మంత్రి దయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న పేరును జనగామ జిల్లాకు పెట్టాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో గౌడ జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు యెలికట్టే విజయ్ కుమార్‌తో కలిసి గౌడ జన హక్కుల పోరాట సమితి 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో సమితి మండలధ్యక్షుడు పొడిశెట్టి వెంకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప పోరాట యోధుడని, బహుజన కులాలను ఐక్యం చేసి ఉద్యమాలకు బీజం వేశాడని తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెడతామని అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంలో చెప్పడం జరిగిందని, తక్షణమే గెజిట్ విడుదల చేసి అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా నుండి పది లక్షల వరకు పెంచుతూ జీవో విడుదల చేయాలని, సేఫ్టీ మూకులు అందించాలన్నారు. సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు మూడు కోట్లు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస రావు, ఐలమ్మ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిత్తలూరి నారాయణ గౌడ్, బిక్కి బుచ్చయ్య గౌడ్,రాష్ట్ర కార్యదర్శిలు గిరగాని సమ్మయ్య గౌడ్, కమ్మగాని పరమేశ్వర్ గౌడ్, తాళ్లపెల్లి పుల్లయ్య గౌడ్, జనగామ జిల్లా అధ్యక్షుడు కార్ల సోమనారాయణ గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పోశాల వెంకన్న గౌడ్, తాళ్ల పెల్లి ఉప్పలయ్య గౌడ్, జనగామ జిల్లా అధ్యక్షులు తాళ్ల సోమనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశ్రేయస్సే పరమావధిగా పాలన : 'కొమ్మూరి'



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజా శ్రేయస్సే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని మాజీ శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ధర్మకంచలోని బాబాసాహెబ్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో మున్సిపల్ మాజీ కౌన్సిలర్, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు గ్యారంటీలను నెరవేర్చి, అత్యంత ప్రాధాన్యత గల గృహజ్యోతి 200 యూనిట్ల పథకాన్ని 50 రోజులు దాటకముందే మంజూరి చేసి న ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. 9 సంవత్సరాలపాటు అబద్ధపు మాటలతో ప్రజలను మభ్యపెట్టి మోసంచేసి రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కోసం, ప్రజా సంక్షేమ పథకాల విషయంలో ఏనాడు చిత్తశుద్ధితో లేదని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అనేది ఉండబోదని, ప్రజల వద్దకే ఇంటి వద్దకే విద్యుత్ అధికారులు వచ్చి వారికున్న ఆధారాలను పరిశీలించి దారిద్రరేఖకు దిగువ ఉన్న పేదవారికి 200 యూనిట్లు వారి ఇంటి వద్దనే మంజూరు చేస్తున్న ప్రభుత్వం ఈ దేశంలో ఎక్కడా లేదని, ఆ ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజాశ్రేయస్సు పరమావధిగా అధికారులు పారదర్శకంగా పనిచేయాలని కోరారు. దొంగ ఓట్లతో గెలిచిన స్థానిక ఎమ్మెల్యే గెలుపు గెలుపే కాదని, ప్రజలు ఎంతో అద్భుతమైన పద్ధతిలో తనకు మద్దతు పలికారని, వారి కష్టసుఖాలలో ప్రాణం ఉన్నంత వరకు కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ధర్మకంచలోని లబ్ధిదారుల ఇళ్లలోకి అధికారులతో పర్యటించి అధికారులు మంజూరు చేస్తున్న ఉచిత 200 యూనిట్ల పథకాన్ని పర్యవేక్షించారు. ఈ పథకాన్ని అక్కడే లబ్ధిదారులతో ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కంచరాములు, పట్టణాధ్యక్షులు బుచ్చిరెడ్డి,నాయకులు నర్సింగరావు, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, సిద్ధిరాములు, రంగురవి,మహిళాకాంగ్రెస్ పట్టణాధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్, 16వ వార్డ్ కౌన్సిలర్ గాదపాక రామ్ చందర్, మిద్దపాక స్టాలిన్, సాయి చరణ్, నాగిళ్ల శ్రీధర్, తిప్పారపు స్వప్న, ఉమా, ప్రకాష్, సుధాకర్, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

అధికారులు నిబద్ధతతో పని చేయాలి

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. నియోజక వర్గ కేంద్రంలో బుధవారం రెవెన్యూ డివిజన్ అధికారి రామ్మూర్తి అధ్యక్షతన పంచాయతీరాజ్,పంచాయతీ ప్రత్యేక సఅధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు ఒకరినొకరు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. మండల కేంద్రంలో మురుగు కాల్వలు ఆపరిశుభ్రంగా ఉన్నాయని,ఫ్లై ఓవర్ బ్రిడ్జి క్రింద చట్ట విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలను ఆపివేయలని, నాణ్యత గల డివైడర్లు, సెంటర్ లైటింగ్‌లను త్వరితగతిన ఏర్పాటు చేయాలని, పనులకు సంబధిత ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. అంబేద్కర్ విగ్రహం నుంచి శివునిపల్లికి వెళ్లే దారి పూర్తిగా దెబ్బతిన్నదని, అండర్ రైల్వే బ్రిడ్జి క్రింద సీసీ రోడ్డు మరమ్మతులు వెంటనే మరమ్మత్తు చేయాలని అధికారులను ఆదేశించారు. కూరగాయల వర్తకులకు వీలుగా శివునిపల్లి, ఘనపూర్ మార్కెట్లను ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద ఏర్పాటు చేయాలన్నారు. అక్రమంగా సర్వీస్ రోడ్లపై ఉన్న మెట్లు, ర్యాంపులు తొలగించాలని, ట్రాన్స్ఫార్మర్, ఇతరత్ర వాటిని మరొక ప్రదేశానికి తరలించాలని, లేదంటే వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. బస్టాండ్ సమీపంలో ఖాళీగా ఉన్న 2 ఎకరాల ఆర్టీసీ స్థలాన్ని ఆ శాఖ అధికారులతో చర్చించి, మంజూరైన 100 పడకల ఆసుపత్రిని నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అలాగే బస్టాండ్ ఆవరణ, శివునిపల్లి ట్రాక్ క్రింద కమ్యూనిటీ టాయిలెట్ ఏ ర్పాటు చేయాలని, మండల స్థాయి అధికారులంతా క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తిస్థాయి సమాచారంతో ఉండాలన్నారు. నిబద్ధతతో పని చేసే ప్రతి అధికారికి తన ప్రోత్సాహం ఉంటుందని, లేదంటే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మంచి రోజులు వస్తాయి...

- మాజీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



నవతెలంగాణ-జనగామ

టిఆర్ఎస్ శ్రేణులకు ప్రజలకు మంచి రోజులు వస్తాయని మాజీ మంత్రి, టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని ఉషోదయ ఫంక్షన్ హాల్‌లో బుధవారం పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావ్, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ అనేక ఉద్యమాలకు పురిటిగడ్డ జనగామ ప్రాంతం అంటే కెసిఆర్‌కు ఎంతో ప్రేమ అన్నారు.జనగామగడ్డ మీద హ్యాట్రిక్ విజయం అందించిన బిఆర్ఎస్ ప్రతీ కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్‌కు ఉద్యమాలు, నిర్బంధాలు కొత్త కాదన్నారు. అధికార మైనా ప్రతిపక్షమైన మనది ప్రజల పక్షం అన్నారు. ఇవ్వాళా కాంగ్రెస్ పార్టీ నోరు పెద్దగా చేసుకొని మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాల గురించి గ్రామాలలో చేర్చ పెట్టాలి అన్నారు. ఎన్నికల ముందు రైతు బంధు ఇవ్వొద్దని ఎలక్షన్ కమిషన్‌కి కంప్లైంట్ ఇచ్చి ఆ కాంగ్రెస్ వాళ్లు అడ్డుకున్నారని, గెలిచిన తరువాత రైతు బంధు ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడు అడిగితే రైతుభంధు ఆపి ఉద్యోగులకు జీతాలు వేసినమని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులకు వ్యంగ్యంగా మాట్లాడడం తప్ప వ్యవహారం తెలవదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను 4 మోసాలు చేసిందని, రైతు బంధు, రుణ మాఫీ, 24 గంటల ఉచిత కరెంటు, వడ్లకు 500 బోనస్ ఇస్తామన్న హామీలు తప్పారని విమర్శించారు. ఉచిత కరంటు గంగలో కలిసి కనీసం 14 గంటలు కూడా కరెంటు ఇవ్వడం లేదన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బడకుంటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ పి.జమున, టిఆర్ఎస్ నాయకులు గద్దెల నర్సింగరావు, రమణారెడ్డి, సిద్ధిలింగం, మేకల కలింగరాజు, పెద్ది రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ యూఐ) రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా బుధవారం ఎన్ఎస్ యూఐ నియోజక వర్గ అధ్యక్షులు షేక్ జానీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసంఘం జాతీయ అధికార ప్రతినిధి బోసాని క్రాంతి కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్, ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామ ప్రత్యేకాధికారికి సన్మానం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని శివునిపల్లి గ్రామానికి చెందిన ప్రత్యేక పాలనాధికారిగా నియమితులైన జిల్లా స్థాయి అధికారి కొండల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి బూర్ల లతా శంకర్, పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ అనిత, కాంగ్రెస్ నాయకులు చిగురు విజయ్ కుమార్, మేకల మల్లేశం, పిట్టల అశోక్, గ్రామస్థులు యంజాల ప్రభాకర్, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి దయాకర్ రావు పరామర్శ



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని కొండాపురం మాజీ సర్పంచ్ గడ్డం యాకయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పసునూరి నవీన్, మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, కిరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు సొసైటీ చైర్మన్‌కు మాతృవియోగం

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని తొర్రూర్ సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి మాతృమూర్తి సోమనసమ్మ అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ బానోత్ రామ్‌దన్, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, పాలకుర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు, జరుపుల బాలు నాయక్, కాంగ్రెస్ నాయకులు అనుముల మల్లారెడ్డి, గోనె దామోదర్ రెడ్డి, ఎంపీటీసీ మడిపల్లి కౌసల్య సోమయాలతో పాటు పలువురు పార్థివ దేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులు మైసిరెడ్డి, ఎల్లయ్యను పరామర్శించి ఓదార్చారు.

పారిశుద్ధ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ఫర్మర్ పింకేష్ కుమార్

నవతెలంగాణ-పాలకుర్తి

జనగామ జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన పారిశుద్ధ్య వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫర్మర్ పింకేష్ కుమార్ సూచించారు. ఈనెల 7 నుండి 14 వరకు చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని గూడూరులో నిర్వహించిన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా చేపట్టిన పారిశుద్ధ్య వారోత్సవాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. విద్యాసంస్థలతోపాటు పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, డంపింగ్ యార్డ్, చెత్త సేకరణ కేంద్రాలు, క్రీడా ప్రాంగణాల్లో పారిశుద్ధ్య పనులను నిర్వహించాలన్నారు. ఫార్మేషన్ రోడ్ల నిర్మాణాలను గుర్తించాలని, డ్రైనేజీలను శుభ్రం చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య వారోత్సవాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. గ్రామాలన్నింటిని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని తెలిపారు. అంతకుముందు పాలకుర్తిలో జరిగిన పారిశుద్ధ్య వారోత్సవాల గ్రామ సభలో ఎంపీపీ నల్లగిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, మహిళా శిశు సంక్షేమ అధికారిని జయంతి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ సంధ్య, ఆర్అండ్‌బి డిఈ జీవన్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రశాంతి, పిఆర్ ఏఈ శ్రీనివాసులు, రవికుమార్, గోపాల్, సమంత్, శ్రీధర్, ఏపీవో అంబాల మంజుల, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీసిబ్బంది,మాజీసర్పంచులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 300 మంది విద్యార్థులకు దాదాపు 70,000 రూపాయల విలువైనఅన్ని సబ్జెక్ట్‌లకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను ఆదిరెడ్డి అకాడమీ చైర్మన్ కల్నల్ డాక్టర్ సి.నరేందర్ రెడ్డి సహకారంతో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఇటికాలపల్లిలో అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాము హాజరై మాట్లాడుతూ నరేందర్‌రెడ్డి ఉద్యోగంలో ఉన్నంతవరకు దేశం కోసం సేవ చేశారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల కొరకు చేస్తున్న సేవలు మరువలేనివన్నారు. జనగామ జిల్లా విద్యాశాఖ పక్షాన అభినందనలు తెలిపారు. నరేందర్ రెడ్డి సహకారం జనగామ జిల్లాలోని 528 ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 35,228 మంది విద్యార్థులు ఏదోరకంగా సేవలను పొందారని గుర్తు చేశారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 10 జిపిఏ సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ గౌసియా బేగం, నోడల్ ఆఫీసర్ మూర్తి, ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, అన్నపూర్ణ ట్రస్ట్ జిల్లా ఇంచార్జి గొట్టె కనకయ్య, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేణు, చంద్రశేఖర్ రావు, క్రిష్ణ మోహన్, మురళీకృష్ణ, యాదగిరి, స్వామి, విష్ణు కుమార్ పాల్గొన్నారు.



ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలకు ఆదరణ

- పార్టీలో చేరిన కోమటి గూడెం యువకులు
- సీపీఎం(ఐ) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ప్రపంచ దేశాలు ఎర్రజెండా వైపు చూస్తున్నాయన్నాయని, పాలనకు ప్రాధాన్యమైన ఆర్థిక వ్యవస్థలను పరిరక్షించేది కమ్యూనిస్టులేనని, ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలకు ఆదరణ పెరుగుతుందని సీపీఎం(ఐ) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కోమటిగూడెం గ్రామంలో యువకులు పార్టీలోకి చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు ఎర్రజెండాదేనని దోపిడి వర్గాల పాలన కూలిపోయి కార్మిక కర్షక రాజ్యం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాసమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టులేనన్నారు. నాటి స్వాతంత్ర పోరాటం తెలంగాణ రైతాంగ పోరాటం మొదలు, అనేక ప్రజా ఉద్యమాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టులకే దక్కుతుందన్నారు.దోపిడి వర్గాలు ప్రజలను ఐక్యం కాకుండా, ప్రాంతాలు, కుల, మతాల పేరిట రాజకీయాలు చేస్తున్నాయన్నారు. నిరంతరం ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. యువత నేటి రాజకీయాల్లో ముందుంటూ ఎర్రజెండా వైపు నిలబడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, కోమటిగూడెం శాఖ కార్యదర్శి ఈదునూరి యాకయ్య, మారబోయిన మల్లయ్య, పల్లెపు రవి, చిట్యాల సాయి కుమార్, మార్గం ప్రకాష్, మేకల సందీప్, జి. రూబెన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తాం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గత సంవత్సరము ఏప్రిల్, మే నెలలో వడగళ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, జనగామ అసెంబ్లీ కాంటెస్ట్ ఎమ్మెల్యే యాసారం కరుణాకర్ చేపట్టిన నిరాహార దీక్ష బుధవారం మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలకు ప్రభుత్వం భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. నష్టపోయిన రైతులకు గత ప్రభుత్వం ఇస్తామన్నా పదివేల నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని విస్తృతం చేసి రాష్ట్రవ్యాప్తంగా చేపడతామన్నారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ నాయకులు ముక్క నరసింహ రావు, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు బొట్ల శేఖర్, అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు మణికుమార్, పండుగ నరేష్ సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఓయూ జెఏసీ నేత తాళ్లపల్లి శివరాం గౌడ్, రైతులు సాంబరాజు వెంకటేష్, నాగరాజు, సందీప్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.



సేవాలాల్ జయంతి ఘనంగా నిర్వహించాలి

- ఆలయ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పాలకుర్తి

ఈనెల 15న జరిగే గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కొడకండ్ల, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, జాటోతు హమ్యా నాయకులు తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్టీ సెల్ నాయకులతో కలిసి ఆలయ నిర్మాణ ప్రదేశాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం కోసం లక్షలాది రూపాయలు వసూలు చేసి, నిర్మాణ పనులు చేపట్టకుండా అర్ధాంతరంగా వదిలివేశారని తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని పరిరక్షించుకొని ఆలయ నిర్మాణం కోసం దృష్టి పెట్టాలని సూచించారు. జయంతి వేడుకలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి నా ఆహ్వానించాలని నియోజకవర్గంలోని గిరిజనులు వేలాదిగా తరలివచ్చి జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్, పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధారావత్ రాజేష్ నాయక్, పాలకుర్తి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్, దేవరపుల ఎస్టీ సెల్ అధ్యక్షులు సజ్జన్ నాయక్, రాయపర్తి మండల ఎస్టి సెల్ అధ్యక్షులు శీను నాయక్, సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ల ఆదినారాయణ, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ బోడ మహేందర్ నాయక్, బాలాజీ నాయక్, దశ్రు నాయక్, బానోతు రవీందర్ నాయక్, భూక్యా శీను నాయక్, సమ్మయ్య నాయక్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత రక్త పరీక్షలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత రక్త పరీక్షలు హన్మకొండ మెడిహిల్ ఆసుపత్రి వైద్యులు డా. హనీఫ్ హుస్సేన్ బృందంచే బుధవారం చిల్పూర్ జిల్లాపరిషత్ పాఠశాలలో రక్త పరీక్షలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన విద్యాశాఖ మండల నోడల్ అధికారి గోవర్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల వివరాలను ఆన్లైన్లో నిక్షిప్తం చేయడానికి బ్లడ్ గ్రూప్ అవసరమగు తరుణంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందుని గమనించిన ఆ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయురాలు ఎండి జుబేదా ప్రత్యేక చొరవతో వారి కుమారుడు డా. ఎండీ హనీఫ్ హుస్సేన్ సాయంతో ఉచిత పరీక్షలు చేయడానికి స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ కుమార్, ఎంఎన్ఓ గోవర్ధన్ మెడికల్ బృందపు సేవలను అభినందించారు. ఆంగ్ల ఉపాధ్యాయురాలు జుబెదా మాట్లాడుతూ మండలంలోని ఇతర పాఠశాలల సిబ్బంది కోరితే విద్యార్థులందరికీ ఉచితంగా రక్తపరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెడిహిల్ హాస్పిటల్ వైద్య బృందం శశాంక్, గీతాశ్రీ, ఎండీ జాశ్రీ, పాఠశాల ఉపాధ్యాయులు డి వెంకటేశ్వర్లు, పర్వీన్, రమాదేవి, దుర్గ, స్వప్న, పావని,సుధారాణి పిఈటి చందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొన్నే గ్రామంలో ఇటికాల బాలరాజు (45)అనారోగ్యంతో మృతి చెందగా 1995 ఎస్ఎస్సి బ్యాచ్.. దాదాపు 40 మంది మిత్రులు 50000 రూపాయలను పోగు చేసుకుని వారి కుటుంబానికి అందించి వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. బాలరాజుకు కూతురు, కుమారుడు ఉన్నారు. కూతురి పెళ్లికి కూడా వారి స్నేహితులు అందరం సహాయం చేస్తామని తెలిపారు. పరామర్శించిన వారిలో నాగిరెడ్డిపల్లె మాజీ సర్పంచ్ భవానిశశిధర్ రెడ్డి, శ్రీరాముల కనకయ్య, పోతుగంటి సత్యం, పంతం నరేష్, కొన్నే గ్రామం నుండి కుందారపు దశరథ, రామచంద్రపురం నుంచి అంజయ్య, పరశురాములు, లింగంపల్లి గ్రామం నుంచి గంటా నర్సింలు, చెంద్రశేకర్, గందే రాము, పడమటి కేశవాపురం నుండి బండారి రమేష్, మన్నాంపల్లీ గ్రామం నుంచి దొంతి సురేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
మహబూబాబాద్
గురువారం | ఫిబ్రవరి 08, 2024 | www.navatelangana.com

ప్రైవేటీకరణ చర్యలను ఉపసవరించుకోవాలి

- మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు ఇచ్చిన కార్మికులు



నవతెలంగాణ-మరిపెడ

మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్యం సేవలలో ప్రైవేటీకరణ సేవలు తీసుకురావడం సరైంది కాదని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మరిపెడ మున్సిపాలిటీ అధ్యక్షులు కేలోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. బుధవారం మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయంలో ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ కమిషనర్ రాజుకు కార్మిక సంఘం నేత కేలోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు అందజేశారు. కార్మిక సమస్యలు పరిష్కారం కోసం ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని శ్రీనివాస్ నాయక్ మున్సిపల్ కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్, మట్టి నాగరాజ్, అశోక్ రెడ్డి, దివ్య, పద్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ యూనియన్ ముందస్తు సమ్మె నోటీస్ అందజేత

నవతెలంగాణ-గార్ల



ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెలో అంగనవాడి కార్యకర్తలు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు డోర్నకల్, గార్ల మండల కార్యదర్శులు దాసరి మల్లేశం, కందునూరి శ్రీనివాస్‌లు కోరారు. ఈనెల 16న జరగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా తెలంగాణ అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో డోర్నకల్ ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం సంబంధిత అధికారులకు ముందస్తు సమ్మె నోటిస్‌ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అంగన్ వాడీలకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 16న జరిగే సమ్మెలో అంగన్‌వాడీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సమ్మెనోటిస్ అందించిన వారిలో అంగన్‌వాడి ప్రాజెక్టు నాయకులు బి.నీలా దేవి, కె.సంధ్య కుమారి, వి.సుజాత, బి.కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ.అంబరీష్

నవతెలంగాణ-మహబూబాబాద్

మార్చి 3న జరిగే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ.అంబరీష్ కోరారు. బుధవారం మానుకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు, హెల్త్ సూపర్వైజర్లకు పల్స్ పోలియోపై వర్క్ షాప్ డిఎంహెచ్వో నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా మార్చి 3న జరిగే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, వైద్యాధికారులకు సూపర్వైజర్ స్టాఫ్‌లను ఆదేశించారు. డిస్ట్రిక్ట్ ఇమ్యూనిజషన్ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్, డిస్ట్రిక్ట్ సర్వలైన్స్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ 5 సంవత్సరాల పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం చేపట్టాలని, హైరిస్క్ ప్రాంతాలు గుర్తించాలని, ఇటుక బట్టీలు, మైగ్రేషన్ పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయాలని, ప్రతి గ్రామంలో పోలియో బూత్ ఉంటుందని, ఆశ కార్యకర్తలకు ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ పడ్డబోయిన శ్రీనివాస్, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్ రామకృష్ణ, హెచ్ఈఓ అరుణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, డివిఎల్ఎం ఉమకర్, వైద్యాధికారులు, సూపర్వైజర్ స్టాఫ్ పాలొన్నారు.

ఉపాధి హామీ సాఫ్ట్‌వేర్‌ను సవరించాలి

- రూరల్ డెవలప్మెంట్ కార్యదర్శికి ఎంపీ కవిత వినతి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా పార్లమెంట్ పరిధిలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద నిర్మించిన వైకుంఠధామం, రైతు వేదికలు, జిపి బిల్డింగ్స్‌కి పూర్తి బిల్లులు మంజూరు కాకుండానే కంప్లీట్ కంప్లీటెడ్ స్టేటస్‌లో పడిన వాటినిసాఫ్ట్వేర్ సవరించి తిరిగి రీఓపెన్ చెసి (యాక్టివ్) మంజూరు చేయాలని కోరుతూ మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత కోరారు. ఈ మేరకు బుధవారం ఢిల్లీలోని కృషి భవన్‌లో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి శైలేష్ కుమార్ (సెక్రటరీ రూరల్ డెవలప్మెంట్)ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు బోడ లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సీనియర్ జర్నలిస్టు యుగేందర్ యాదవ్ తండ్రి సంవత్సరికం, విలేఖరి సత్యనారాయణ రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఇంటికి వెళ్ళి పరామర్శించారు. బండారు జనార్ధన్ గౌడ్ ఇటివలే మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొమటిపల్లి గ్రామంలో పలువురు పలు ప్రమాదాలలో మృతి చెందగా వారి స్వగృహానికి వెళ్ళి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, నీలం దుర్గేష్, నజీర్ అహ్మద్, కముటం శ్రీను, రవీందర్ రెడ్డి, వీరు నాయక్, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సమస్యలపై తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయ సమస్యలపై కేసముద్రం స్టేషన్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి తాసిల్దార్ టీ. దామోదర్‌కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. కేసముద్రం మండల ప్రజలు పాఠకుల విజ్ఞాన సమాచార అభివృద్ధి కొరకు గ్రామ పెద్దలు పుర ప్రముఖుల ఆలోచన మేరకు కేసముద్రం మండల కేంద్రంలో 1978లో కీర్తిశేషులు తెరాల కృష్ణమూర్తి, తేరాల వెంకటయ్య, వివేకనంద గ్రంథాలయ కమిటీ ఏర్పాటు చేసి ఆనాటి వివేకానంద గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ బి.రవీందర్ రెడ్డి పేరు మీద 108 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించారు. అనంతరం కమిటీ సభ్యులు చందాలు వేసుకొని ఒక రీడింగ్ రూమ్, ఒక ఆఫీసు రూమ్ రెండు గదులతో గ్రంథాలయ భవనం నిర్మాణం చేపట్టారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి దామోదర్‌కు గ్రంథాలయ సమస్యలపై వివరించి వినతిపత్రం మండల గ్రంథాలయ అధికారి చారి అభిషేక్ అందజేశారు. ప్రత్యేక అధికారి మాట్లాడుతూ త్వరలో నేను వివేకానంద గ్రంథాలయ కమిటీ వారిని పిలిపించి మాట్లాడి గ్రంథాలయ సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. పాఠకుల విజ్ఞాన సమాచార అభివృద్ధికై సహకరిస్తానని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల గ్రంథాలయ అధికారి చారి అభిషేక్, గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ గ్రంథాలయ సహాయకుడు బాబా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

- మండల ఇంచార్జి విజయ్ పాల్ రెడ్డి



నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో సైనికుల్లా పనిచేయాలని మండల ఇంచార్జి విజయ్ పాల్ రెడ్డి, సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, ప్రసాద్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని ప్రజలకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. అనంతరం యూత్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్‌తో కలిసి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ఝాన్సీ రాజేందర్ రెడ్డి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. నిత్యం బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అభ్యున్నతికి కృషి చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో త్వరలో జరుగనున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల నాయకులు పయ్యావుల కేశవ్, మహేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, చిలుక దేవేంద్ర, బెడద మంజుల, చిలుక సంపత్, చంద్రమౌళి, చిలుక ఐలయ్య, చెరుకు యాకయ్య, సుంకరి సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపీపీ

నవతెలంగాణ-పెద్దవంగర



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతామని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దోమల నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈఈ యాకూబ్ పాషా, పంచాయతీ కార్యదర్శి రాజు, అంగన్వాడీ టీచర్లు, మండల ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శి బానోత్ ఎల్లోజీ, గ్రామ యూత్ ప్రధాన కార్యదర్శి ఎల్తూరి మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈదురు వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక డ్రైవ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి

నవతెలంగాణ-గూడూరు



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పారిశుద్ధ ప్రత్యేక డ్రైవ్‌ను ప్రతి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని తాసిల్దార్ ఎం.అశోక్ కుమార్, ఎంపీడీవో రోజా రాణిలు అన్నారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గూడూరులో తాసిల్దార్ ఎం.అశోక్ కుమార్, వెంగంపేటలో ఎంపీడీవో రోజా రాణి వివిధ గ్రామాలలో అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 7 నుండి15 వరకు జరుగు ప్రత్యేక కార్యక్రమంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఆయా గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

బీజేపీ ప్రభుత్వ మతతత్వ విధానాలను వ్యతిరేకిద్దాం

- సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కార్మికుల మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. డోర్నకల్ సిపిఎం పార్టీ కార్యాలయంలో దాసరి మల్లేశం అధ్యక్షతన జరిగిన సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పూర్తయిన రైతాంగ, కార్మిక ప్రజా సమస్యలను పరిష్కరించలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుందని విమర్శించారు. బిజెపి నరేంద్ర మోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థలు లాభాలు గరిష్ట స్థాయికి చేరాయన్నారు. మరోవైపు 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి నిరుద్యోగం పెరిగిందన్నారు. 2014 ఎన్నికల సందర్భంగా స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు మేరకు రైతులు పండించిన పంటకు ఎంఎస్పీ నిర్ణయిస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, వ్యవసాయ ఉత్పత్తిలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న జరుగుతున్న గ్రామీణ భారత్ బంద్ కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టివెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు బొమ్మేన అశోక్ కుమార్, పార్టీ మండల కార్యదర్శి ఉప్పంపల్లి శ్రీనివాసరావు, దాసరి మల్లేషం, బోయినపల్లి దేవేందర్, రామగాని మారుకొండయ్యా, కొడవందల సైదులు, పీవీఆర్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్: ఫిబ్రవరి 16నగ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మొడెం వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. బుధవారం కేసముద్రం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆఫీస్‌లో జాటోతు వెంకన్న అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర, బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధాయం పడిపోయి పేదల సంఖ్య పెరిగిపోతుందని, ఏప్రిల్ పార్లమెంటు ఎన్నికల దృష్టిలో పెట్టుకొని కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం తిరిగి రాయితీలను ప్రకటిస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నదని దుయ్యబట్టారు. చారిత్రాత్మకమైన రైతన్న పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ నల్లచట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వకంగా హామీలు ఇచ్చిందని, వాటిని అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టెందుకు పూనుకుందన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులనుఉపసంహరించలేదని,ఆందోళన సందర్భంగా చనిపోయిన 750 రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదన్నారు. బిజెపి మోసపూరితమైన వాగ్దానాలకు నిరసనగా ఈ నెల16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్తినేని పాపారావు, బొబ్బాల యాకుబ్ రెడ్డి, గొడిశాల వెంకన్న, కావటి నరసయ్య, అల్బుగొండ సావిత్ర, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొన్నారు.





మరిపెడ : కార్మిక హక్కుల కోసం ఉద్యమించాలని, కేంద్రంలో దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీ అవలంభిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న సార్వత్రిక సమ్మె భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని సిఐటియు మరిపెడ మండల కన్వీనర్ దుండి వీరన్న పిలుపు నిచ్చారు. బుధవారం మరిపెడ మండల కేంద్రాల్లోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు-అనుబంధ) సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, అధ్యక్షులు జరిగిన సమావేశంలో దుండి వీరన్న పాల్గొని మాట్లాడుతూ కార్మిక చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని, రైతు వ్యతిరేక నల్ల చట్టాల ద్వారా కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందని నల్ల చట్టాలను రద్దు చేస్తున్నామని తాత్కాలికంగా వాయిదా వేసి, మళ్లీ ఆచట్టాల అమలుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. ఈకార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, వలస కార్మిక సంఘం నేత బొడ్డు వెంకన్న, ఆనేపురం మాజీ సర్పంచ్ వీరన్న,నాయకులు యాదగిరి, వెంకన్న, కామెండ్ల వెంకన్న, మార్బుల్ సాబ్, సుధాకర్ నాయక్, పోలేపాక వెంకన్న, భాస్కర్, ముత్తయ్య, సైదుల్, జామ్మూర్తి, బాబు, నాగయ్య పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలపై విస్తృత అవగాహన చేపడతాం

- అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జెడ్పి హైస్కూల్ తనిఖీ

నవతెలంగాణ-బయ్యారం

ప్లాస్టిక్ వస్తువుల వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన చేపట్టాలని ప్లాస్టిక్ రహిత సమాజాభి వృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ పిలుపు నిచ్చారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా బుధవారం మండలంలోని గంధంపల్లి, కొత్తపేట గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి త్రాగునీరు, పారిశుధ్యం, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపులను ప్రత్యక్షంగా పరిశీలించారు. గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక యంత్రాల పని తీరును అడిగి తెలుసుకున్నారు. బయో వ్యర్థాల తరలింపు పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. రోగుల నమోదు సంఖ్య పెంచాలన్నారు. సిజేరియన్ ఆపరేషన్లతో వచ్చే సమస్యలను వివరిస్తూ సాధారణ ప్రసవాల పై అవగాహన పెంపొందించాలన్నారు. అనంతరం గంధంపల్లి, కొత్తపేట గ్రామాలలో ఉన్న ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి పారిశుధ్యం పనులను పరిశీలించారు. పాఠశాలలో తరగతి గదిని సందర్శించి విద్యార్థుల ప్రతిభ పాఠవాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. విద్య పట్ల ఆసక్తి పెంపొందించు కోవాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులను వినియోగించరాదని, తల్లిదండ్రులుకు కూడా ప్లాస్టిక్ వస్తువులు వినియోగించకుండా వాటివలన వచ్చే అనర్థాలను తెలియజేయాలన్నారు. జడ్పి హైస్కూల్ నుసందర్శించి మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు. డిజిటల్ క్లాస్‌లను పర్యవేక్షించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యపట్ల మక్కువ చూపాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. వారి ప్రతిభ, సామర్థ్యాలను పరిశీలించేందుకు మ్యాథ్స్, కెమిస్ట్రీ సబ్జెక్టలలో పలు ప్రశ్నలు వేసి విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, విలేజ్ ఆర్గనైజర్లుతో సమావేశం నిర్వహించి విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు.మహిళలు తయారు చేస్తున్న గుడ్డ సంచీలను పరిశీలించి విస్తృతంగా పంపిణీ చేయడంతో పాటు ప్రతి ఒక్కరూ వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ రెడ్డి, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటాచార్యులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మోపా మండలాధ్యక్షులుగా రమేష్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల మోపా ముదిరాజ్ అధ్యక్షుడిగా కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన నారాబోయిన రమేష్ ప్రధాన కార్యదర్శిగా దన్నసరి గ్రామానికి చెందిన కొండసురేష్ ముదిరాజ్ నియమిస్తూ నియామక పత్రాన్ని మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేవీ రమణ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజులకు సరైన రిజర్వేషన్ ఫలాలు అందడం లేదని మేము ఎంతో మాకంత రిజర్వేషన్ వాట అనే నిదానంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కేసముద్రం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బాధ్యత అప్పగించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజు, జిల్లా అధ్యక్షులు దుండి శ్రీనివాస్ నియోజకవర్గం అధ్యక్షులు సింగని మహేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి దుండి అశోక్ ముదిరాజ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

- ఎంఆర్‌వో మహబూబ్ అలీ

నవతెలంగాణ-చిన్నగూడూరు

ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మార్వో మహబూబ్ ఆలీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యాచరణ ప్రణాళిక నేటి నుండి 15వ వరకు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. బుధవారం గుండంరాజుపల్లి, పగిడిపల్లి ప్రత్యేక పాలన అధికారిగా గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి గ్రామంలో ఉన్న పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, శిథిల భవనాలు, పాడుబడిన బావులను గుర్తించి గ్రామ సభలో చర్చించారు.

ఇందిరమ్మ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల రంగారెడ్డి గెస్ట్‌హౌస్‌లో బుధవారం ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా గంగారబోయిన శ్రీను, జంపాల శ్రీనివాస్, కొత్త శేఖర్, గాడిపల్లి జీవన్, జీనక శేఖర్, పిల్లి వీరన్న, బానోత్ వెంకన్న, నీలం శంకరయ్య, దొంగరి నరసయ్య, గుండ్ల నిరంజనులను ఎన్నుకున్నారు.గ్రామంలో సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మండల ప్రధాన కార్యదర్శి సూదగని నాగేష్, సీనియర్ నాయకులు బిక్కు నాయక్, ఎస్సి సెల్ అధ్యక్షులు అధామ్, గ్రామ పార్టీ అధ్యక్షులురమేష్,సుధాకర్, కిరణ్, శ్రీను, శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు దుండి వెంకన్న, అనిల్, శ్రీనివాస్, యాకయ్య, వెంకన్న, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





సేవాలాల్ జయంతి అధికారికంగా నిర్వహించాలి

- సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్

గిరిజన ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా ప్రకటించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కోరారు. బుధవారం హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. మన దేశ నాణ్యంపై సంత సేవాలాల్ బొమ్మ ముద్రించాలని, సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంపై తెలంగాణ శాసన సభ్యులందరితో అంగీకరింపు చేసి పార్లమెంట్‌కి పంపించి అనుమతి లభించేలా తన సహకారం అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారుడు, మాజీ శాసనసభ్యులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ డిసిసి అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్ చందర్ రెడ్డి పాల్గొన్నారు.



సుమన్ వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నిరసన

నవతెలంగాణ-గార్ల

సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు కాపాడాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చిత్ర పటానికి చెప్పుల దండ వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సియం రేవంత్ రెడ్డి చెప్పే నిజాలను తట్టుకోలేకనే బిఆర్ఎస్ నేతలు మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను మాట్లాడటం మానుకొని తప్పులను సరి చేసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టి.కృష్ణగౌడ్, యం.రాము గౌడ్, జె. శ్రీనివాసరావు, ప్రసాద్, దీకొండ రాము, బి.వి కోలా కుమార్ గౌడ్, తోడేటి శ్రీనివాస్ గౌడ్, మురళి, ఐలయ్య, రమణ, సుందర్, అఫ్జల్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ ఉద్యోగస్తుల సమ్మె నోటీస్ అందజేత

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 16 న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెలో గ్రామ దీపికలు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూ రి శ్రీనివాస్ కోరారు. ఈ నెల 16 దేశవ్యాప్తంగా జరగను న్న సార్వత్రిక సమ్మెలో భాగంగా ఎపియంకు తెలంగాణ ఐకెపి, వివోఏల ఉద్యోగుల సంఘం (సిఐటియు) అధ్వ ర్యంలో బుధవారం ముందస్తు సమ్మె నోటిస్‌ను అందజే శారు. సమ్మెలో గ్రామ దీపిక లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో వినోద, లక్ష్మీ, మౌనిక, రమా, సైదులు తదితరులు ఉన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజా పాలన దరఖాస్తులలో రేషన్ కార్డు నెంబరు కరెక్ట్‌గా ఉండి ఎల్పిజి కనెక్షన్ నెంబర్ తప్పుగా నమోదైన వారి వివరాల సేకరణకు పర్యటించే క్షేత్రస్థాయి బృందాలు సమన్వయంతో పని చేసేలా మండల స్థాయి అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజా పాలనలో రేషన్ కార్డు నెంబర్ కరెక్ట్‌గా ఉండి ఎల్పిజి గ్యాస్ నెంబర్ తప్పుగా నమోదైన వారి వివరాలను సరి చేసేందుకు క్షేత్రస్థాయిలో ఈనెల 8వ తేదీ నుండి నాలుగు రోజులపాటు పర్యటిస్తున్నందున పర్యవేక్షణ కొరకు మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల ఆధ్వర్యంలోని సిబ్బందితో గ్రామీణ ప్రాంతంలో ఐదుగురితో బృందాన్ని పట్టణ ప్రాంతంలో ఐదుగురితో బృందాన్ని ఏర్పాటు చేసినందున క్షేత్రస్థాయిలో సమన్వయంతో విధులు నిర్వహించేలా మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈనెల ఎనిమిదో తేదీ ఉదయం ఎనిమిది గంటల నుండి గ్రామాలలోనూ, పట్టణాలలోనూ పర్యటిస్తారని, క్షేత్రస్థాయి బృందానికి సహకరించి సంబంధిత ఎల్పిజి గ్యాస్ కన్స్యూమర్ నెంబరు జిరాక్స్, గ్యాస్ బుకింగ్ రిసిప్ట్ అందజేసి ప్రజాపాలన యాప్‌లో సరి చేయించుకునేలా మండలస్థాయి అధికారులు పర్యవేక్షించాలని, సజావుగా నిర్వహించేలా జిల్లా అధికారులు ఆర్డీవోలు పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పీ సీఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్‌డివోలు అలివేలు, నరసింహారావు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కోసం దరఖాస్తులు చేసుకోండి

నవతెలంగాణ-మహబూబాబాద్

2024 విద్యా సంవత్సరానికిగాను బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్ అండ్ నాన్- రెసిడెన్షియల్) పథకంలో భాగంగా, ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేయడానికి మహబూబాబాద్ జిల్లాలోని ప్రయివేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలల నుండి దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతున్నదని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఆర్.సన్యాసయ్య నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రెసిడెన్షియల్ పథకంలోని విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్ వసతి, భోజన వసతితో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, మరియు నోట్ పుస్తకములకు గాను ప్రతి విద్యార్థికి రూ.42,000/- చొప్పున చెల్లించబడునని బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ (నాన్- రెసిడెన్షియల్) పథకంలో బాగంగా విద్యార్థులకు ట్యూషన్‌తో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకములకు గాను ప్రతి విద్యార్థికి రూ.28,000/- చొప్పున చెల్లించబడునని తెలిపారు. దరఖాస్తు పారముల కొరకు షెడ్యుల్డ్ కులముల అభివృద్ధి శాఖ మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయం రెండవ అంతస్తు (రూమ్. నెం.17) నందు సంప్రదించగలరని పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు 29 వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు.

హీటర్ షాక్‌తో యువకుడు మృతి

నవతెలంగాణ-గార్ల

ప్రమాదవశాత్తు వాటర్ హీటర్ వైరు తగిలి విద్యుత్ షాక్‌కు గురై విద్యార్థి మృతి చెందిన విషాద సంఘటన మండలంలో బుధవారం జరిగింది. ఏఎస్సై రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పుల్లూరు పంచాయతీ బంగ్లా తండాకు చెందిన జాటోత్ నితిన్ (20) అనే బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి తన ఇంట్లో బాత్ రుం దగ్గర వాటర్ హీటర్‌ను ఆన్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు హీటర్ వైరు చేతికి తగలడంతో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి జాటోత్ మోతీలాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్సై రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యూటిఎఫ్ మండలాధ్యక్షులుగా సుందర్ కుమార్

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యూటిఎఫ్)మండల అధ్యక్ష్య కార్యదర్శులుగా మాచర్ల సుందర్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ కె.షరీఫ్‌లను ఎన్నుకున్నారు.మండల కేంద్రంలో బుధవారం జరిగిన సుందర్ కుమార్ అధ్యక్షతన జరిగిన యుటిఎఫ్ మండల మహాసభలో జిల్లా కార్యదర్శి ఎస్.మంగయ్య ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయరంగ సమస్యలపై అనునిత్యం పోరాటాలు చేస్తున్న యూటిఎఫ్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం జిల్లా నాయకులు జి.భద్రునాయక్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా టీ.తులసి దాస్, డి.స్వర్ణలత, కోశాధికారిగా ఎండి అబ్దుల్ ఖదీర్, కార్యదర్శులుగా ఎం.రాము, కే.దేవేందర్, డి.పద్మ పి.విజయ, ఎల్.సునీత, కే.రాజేశ్వరి, మహిళా కార్యదర్శిగా జె.సుశీల, ఎకడమిక్ కన్వీనర్‌గా సిహెచ్.సుబ్బారావు, సాంస్కృతిక కన్వీనర్‌గా ఎం.రేణుక, జిల్లా కమిటీ సభ్యులు కె.రామకృష్ణ, ఓ.ధనలక్ష్మి, ఆడిటర్ ఎం.రవీంద్ర ప్రసాద్‌లు ఎన్నుకున్నారు.

బాల్క సుమన్ పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-బయ్యారం

సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సత్తుపల్లి ఎన్నికల కోఆర్డినేటర్, మాజీ మండలాధ్యక్షుడు వడ్లమూడి సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కొత్తపేటలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డికి బాల్క సుమన్ బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బొగ్గారపు నాగేశ్వరరావు, తీగల వెంకటయ్య, పంతులు నాయక్ గంగావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని ఎన్మపల్లి గ్రామ అఖిల భారత యాదవ సంఘం నూతన కమిటీని బుధవారం మండల యాదవ సంఘం అడ్ హక్ కమిటీ నాయకులు పరుష బోయిన లచ్చయ్య యాదవ్, కాటవేన రాజయ్య కాట్రేవుల లచ్చయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షునిగా గంగుల దుర్గయ్య, ఉపాధ్యక్షునిగా జాగరి కత్తరసాల, ప్రధాన కార్యదర్శిగా జాగరి మధుకర్, కోశాధికారిగా సంఘ రాజయ్య సహాయ కార్యదర్శి జాగరి చిన్న కత్తులతో పాటు కార్యవర్గ సభ్యులుగా సల్పాల రాజయ్య, భైరవేణి మల్లేష్, అనుముల రమేష్, పంతుల పర్వతాలు, జాగరి చంద్రయాలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గంగుల దుర్గయ్య మాట్లాడుతూ సంఘం బలోపేతానికి పనిచేస్తూ యాదవుల అభివద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించి సభ్యుల ఆలోచన మేరకు నిర్ణయాలు తీసుకుంటామన్నారు. తన ఎన్నికల సహకరించిన యాదవ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. యాదవ సంఘం యువజన కమిటీ ఎన్నిక యాదవ్ సంఘం యోజన కమిటీని యాదవ సంఘం నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా జాగరి మధుకర్, ఉపాధ్యక్షుడిగా రమేష్, ప్రధాన కార్యదర్శి జాగరి రాకేష్, సహాయ కార్యదర్శిగా జాగరి రాజు,



కోశాధికారిగా ఒడితెల కుమార్, కార్యవర్గ సభ్యులుగా గంగుల రాజేష్, జాగరి శ్రీకాంత్, జాగరి దేవరాజ్, జాగరి అంజన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యాదవులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగాలన్నారు. మొత్తం మీద యాదవుల ఐకమత్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముల్కల రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు

నవతెలంగాణ-రేగొండ

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిపిఓ సామ్యూల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ%శీ% ప్రవేశపెట్టిన ప్రత్యేక పారిశుధ్య వారోత్సవ కార్యక్రమాలు ఈనెల 7 నుండి 15 వరకు జరగనున్నట్లు ఆయన తెలిపారు. పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా బుధవారం మొదటి రోజులో భాగంగా రేగొండ మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ లలో పాదయాత్ర చేపట్టి గ్రామాల్లో నెలకొన్న పారిశుధ్య సమస్యలు, త్రాగునీటి సమస్యలను గుర్తించడం జరిగింది. పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సైడ్ డ్రైనేజీలు శుభ్రంగా చేసుకోవడం, చెత్తాచెదారం లేకుండా గ్రామాలను శుభ్రపరచుకొనుట, పారిశుద్ధ కార్యక్రమంలో గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ భాగస్వాములై గ్రామాల అభివద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, ఎంపీటీసీ శనిగరపు వెంకన్న ఎంపీడీవో సురేందర్, తాసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీ ఓ రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు వారి వారి గ్రామాలలో పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ గ్రామాల్లో పారిశుధ్య వారోత్సవాలు కార్యక్రమం జరుగుతున్న దశ్యం.

పారిశుద్ధ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-టేకుమట్ల

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల కార్యక్రమంలో గ్రామాల్లోని ప్రజలందరూ భాగస్వాములు కావాలని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని కుందనపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన వారం రోజుల పాటు సాగే ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని అధికారులు నాయకులతో కలిసి రోడ్లు శుభ్రం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 7 నుండి 15 వరకు జరిగే పారిశుధ్య కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొలన్నారు. గ్రామంలోని రోడ్లు, డ్రైనేజీలు, ప్రతిరోజు శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మల్హర్ రావు : గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావించింది. ప్రతి పల్లెను పరిశుభ్రంగా మార్చలన్న లక్ష్యంతో బుధవారం నుంచి ఈ నెల 15 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. ఈ క్రమంలో ప్రత్యేక పారిశుధ్య పనులు అన్ని గ్రామాల్లో ప్రారంభమయ్యాయి. సర్పంచ్‌ల పదవీకాలం పూర్తికావడంతో ఈనెల 2 నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల్లో అభివద్ధి పనులు చేపట్టడంతోపాటు పారిశుధ్య నిర్వహణకు నిర్ణయించింది. ఈ కార్యక్రమాల్లో మహిళ, యువత, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు ఇవే....

మండలంలో మొత్తం 15 గ్రామపంచాయితీల్లో 72 మంది మల్టీ పర్పస్ కార్మికులు ఉన్నారు. వీరితోపాటు పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు గ్రామాల్లో సమస్యలు గుర్తించి ప్రణాళికలు రూపొందించాలి. ప్రతిరోజూ గ్రామాల్లో రోడ్లు శుభ్రం చేసి, డ్రైనేజీల్లో పూడిక తీయాలి. మురికి నీరు నిల్వలు ఉంచకుండా చర్యలు తీసుకోవాలి. వీధుల్లో రోడ్లపై గుంతలు పూడ్చాలి. పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాలు, మార్కెట్, బస్సు షెల్టర్లు ఇతర ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేయాలి. ఖాళీగా ఉన్న ప్లాట్స్‌లో మురుగు నీటిని తొలగించాలి. శిథిలావస్థలో ఉన్న ఇండ్లు, భవనాలు కూల్చివేయాలి. నిరుపయోగంగా ఉన్న బావులు, బోర్ బావులను పూడ్చాలి. మురికి కాల్వల్లో మురికి నీరు నిల్వగా ఉండే ప్రాంతాల్లో దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్ వేయాలి. వీధుల్లో దోమల మందు స్ప్రే చేయాలి. శుక్రవారం డ్రై డేగా పాటించి ఇళ్లలో నిల్వగా ఉన్న నీటిని తొలగించాలి. పరిసరాలను శుభ్రం చేయాలి.

గణపురం : గ్రామాల పరిశుభ్రతే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని స్పెషల్ ఆఫీసర్, డీఆర్‌డీఓ పీడీ పురుషోత్తం అన్నారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ వరకు అన్ని గ్రామాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమాలల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. గ్రామంలో ఉన్న అన్ని రోడ్లు, డ్రైనేజీలను ప్రతీ రోజూ శుభ్రం చేయాలని జీపీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి విజేందర్, సిసి బాబా, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-టేకుమట్ల

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండలంలోని రాఘవపూర్, గర్మిళ్లపల్లి, వెలిశాల, పంగిడిపల్లి , ఆసిరెడ్డిపల్లి, ద్వారక పేట, వెంకట్రావుపల్లి, బోర్నపల్లి, ఏంపేడు, కుందనపల్లి, బండపల్లి, వెలంపల్లి, దుబ్యాల, మందలోరిపల్లి, రాఘవ రెడ్డి పేట, టేకుమట్ల, రామకిష్టాపూర్ టి, అంకుషాపూర్, సుబ్బక్క పల్లి గ్రామాలలో ఎంఎస్ఆర్ఇజిఎస్ కింద మంజూరైన 2 కోట్ల 35 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని బడుగు బలహీన వర్గాలను అభివద్ధి చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. గ్రామాలలో ఉన్న సమస్యలను తన దష్టికి తీసుకురావాలని పరిష్కారమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గానికి అనేక నిధులు తీసుకువచ్చి రాష్ట్రంలోనే అభివద్ధిలో భూపాలపల్లి నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలుపుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, ఎంపీడీవో అనిత, ఎంపివో సురేష్, పిఆర్ ఏఈ రాజయ్య, ఎంపీటీసీ సంఘీ రవి వివిధ గ్రామాల స్పెషల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూనెటి రమేష్,కాంగ్రెస్ నాయకులు గాజర్ల అశోక్, వైనాల రవీందర్, స్వామి రావు, దాసారపు సదానందం, కమురుద్దీన్, తోట గట్టయ్య కృష్ణారెడ్డి, రాజేందర్, చిరంజీవి, అల్లం ఓదెలు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు కొత్త చట్టాలు రూపొందించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మహిళల భద్రతకు కొత్త చట్టాలు రూపొందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు డిమాండ్ చేశారు బుధవారం జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమానికి కుమ్మరి రాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు భద్రత కల్పించేలా కొత్త చట్టాలను రూపొందించాలన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహిళా అభ్యున్నతి కోసం అనేక పోరాటాలు చేశామన్నారు. ప్రతి మహిళ మరో సావిత్రిబాయి పూలేల కావాలని పిలుపునిచ్చారు. అణిచివేయబడుతున్న ప్రతి మహిళ అగ్ని జ్వాలలై ఉండాలని విద్యా రంగంతో పాటు రాజకీయాల్లోనూ మహిళలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సమాజంలో హార్మోన్ల లోపంతో 12 13 ఏళ్ల వయసులోనే పేడదోవ పడుతున్నారని దానికి కారణం సోషల్ మీడియా ఇంఫాక్ట్ అని తెలిపారు యూట్యూబ్ టిక్ టాక్ ఇంస్టాగ్రామ్ సినిమాల్లో ఆసక్తిగల చిత్రాల వలన తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనవసరమైన సోషల్ మీడియా జోలికి పోవద్దని సూచించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్త్రీని సమాజంలో రెండో తరగతికి చెందిన మనుషుల్లాగా చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక సమాజంలో ఉన్న మహిళలకు అమ్మాయిలకు దేశ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రగతిశీల ఆలోచనతో అన్ని రంగాలలో తమ స్థానాన్ని దక్కించుకునేలా మహిళ హక్కులు పరిరక్షణకు పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అప్పుడే మహిళ సాధారికత సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ్, ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కమిటీ కన్వీనర్ అఖిల, అంకిత, దుర్గ భవాని, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ : కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు

డ్రైవ్ లో భాగంగా ప్రభుత్వ కార్యాలయ లను ట్యాంకులను,రోడ్లు శుభ్రం చేయాలని,పిచ్చి మొక్కలను తొలగించాలని జాతరలో సైతం ప్లాస్టిక్ వాడకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. బుదవారం తాడ్వాయి మండలం మేడారం జాతరలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పటిష్ట కార్యాచరణతో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ను విజయవంతం చేయాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా ప్రధాన అజెండాగా ప్రత్యేక అధికారులు పనిచేయాలని, నిర్దేశిత కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీ విధులలో పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, డ్రైవ్ సందర్భంగా గ్రామంలో ఉన్న త్రాగునీటి పైప్ లైన్, కుళాయి లీకేజీలను అరికట్టాలని, త్రాగునీరు సరఫరా ఇబ్బంది ఉన్న ఇండ్లు, వార్డులను గుర్తించి గ్రామీణ నీటి సరఫరా అధికారుల సమన్వయంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని, వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులు జాతర సమయంలో లో ప్లాస్టిక్ కవర్లను వినియోగించకుండా చూడాలని పేర్కొన్నారు. ప్రత్యేక పారిశుధ్య



డ్రైవ్ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన పనులు గుర్తించి, రాబోయే వారం రోజుల్లో పటిష్ట కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. గ్రామాల్లో అధికంగా చెత్త ఉండే వల్నరబుల్ ప్రదేశాలను గుర్తించి, వాటిని శుభ్రం చేయాలని, అక్కడ చెత్త వేయకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించిన తర్వాత మన గ్రామాల్లో స్పష్టమైన మార్పు కనిపించాలని అన్నారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా గ్రామంలో ఉన్న గుంతలను పూడ్చి వేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, మురికి కాలువలను శుభ్రం చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న నీటిని తొలగించి పూడ్చి వేయాలని, దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ నీటి నిల్వ ప్రాంతాల్లో విసరడం, యాంటి లార్వా చల్లడం , ఫాగింగ్ వంటి నియంత్రణ చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామంలో ఉన్న మార్కెట్ స్థలాలు,అంగన్వాడీలు, ఆరోగ్య కేంద్రాలు, బస్ స్టాప్‌లు,ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయాలని, శిధిలావస్థ ఇండ్లు, భవనాల చెత్తను శుభ్రం చేయాలని, పాడైన పనికిరాని బోరు బావులు మూసివేయాలని, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు,వేస్ట్ స్టెబిలైజేషన్ పాండ్స్ ద్వారా నీటి నిర్వహణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేసి మద్యం, మాదక ద్రవ్యాలు, గుట్కా మొదలైన వాటి వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం కల్పించాలని అన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం విజయవంతం చేయడం కోసం స్వయం సహాయక బృంద సభ్యులను, యువతను చురుగ్గా పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులను ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమానికి ఆహ్వానించి వారు పాల్గొనే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ , జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య , డి ఎల్ పి ఓ స్వరూప రాణీ , గ్రామల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

మేడారంలో ఘనంగా గుడి మెలిగే పండుగ





- మహా జాతర పూజా కార్యక్రమాలు ప్రారంభం
- సమ్మక్క సారలమ్మ ఆలయాలు శుద్ధి
- పత్యేక పూజలు నిర్వహించిన పూజారులు

నవతెలంగాణ- తాడ్వాయి

మేడారం, కన్నెపల్లి గ్రామాలలో పూజారులు బుధవారం గుడి మెలిగే పండుగ ఘనంగా నిర్వహించారు. మహా జాతరకు రెండు వారాల ముందు ఈ గుడి మెలిగే పండుగ ను చేస్తారు. పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు అత్యంత నియమ నిష్ఠలతో డోలు వాయిద్యాలు నడుమ, పూజారులు వారి ఇండ్లను శుద్ధి చేసుకుని, అటవీ ప్రాంతానికి వెళ్లి గుట్ట గడ్డిని సేకరించి గుడిపై కప్పారు. అనంతరం పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు సతీమణి సిద్దబోయిన భారతి ఆధ్వర్యంలో మహిళలు కొక్కెర వినోదం, సిద్దబోయిన వైష్ణవి, విజయ, మరియు మహిళలు గుడి లోని వనదేవతను రంగురంగుల ముగ్గులు వేసి అందంగా అలంకరించారు. గుడి ప్రాంగణం మొత్తం రంగురంగుల ముగ్గులతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. గుడి మెలిగే పండగతో వనదేవతల మహా జాతర ప్రారంభమైనట్లు పూజారులు భావిస్తారు. ఇప్పటినుంచి పూజారులు అత్యంత నియమనిష్ఠలు పాటిస్తారు. మళ్లి వారం 14 తారీకు నాడు వచ్చే బుధవారం రోజున మండే మెలిగే పండుగను నిర్వహిస్తారు. దీంతో జాతర ఘట్టం ప్రారంభం అవుతుంది. మేడారం జాతర ఉత్సవాలు ఊపందుకున్నాయి. మళ్లీ వచ్చే మూడవ బుధవారం 21 తారీకున జాతర ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన మునేందర్, కొక్కెర కృష్ణయ్య, మల్లెల ముత్తయ్య, బొక్కెన్న, మహేష్, సిద్ధబోయిన అరుణ్, సిద్దబోయిన పాపారావు, దశరథం, సిద్ధబోయిన నితిన్, అభ్యుదయ సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన బోజారావు, రానా రమేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



జాతర విజయవంతానికి సహకరించాలి

- ములుగు ఎస్పీ డాక్టర్ డాక్టర్ శబరీష్

నవతెలంగాణ-ములుగు

మండలం దుర్గంపేటలోని ఎస్ఎస్ఆర్ హెూటల్‌లో మేడారం జాతర - 2024 పై మీడియా ప్రతినిధులతో ముచ్చటించారు. ఎస్పీ మాట్లాడుతూ జాతర విజయవంతంలో మీడియా మిత్రులు కీలక పాత్ర పోషింస్తున్నరని ప్రజలకు జాతరలో పాటించవలసిన జాగ్రత్తలు తెలియచేయగలిగే ఒకే ఒక మాద్యమం మీడియానే అని చెప్పారు. జాతరలో సుమారుగా 14000 మంది పోలీసులతో బందోబస్తు, 1000 మంది మహిళా పోలీసులతో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయడమైనదని, జాతరలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా సుమారుగా 500 మంది సీసీఎస్ సిబ్బందితో నేరాల నియంత్రణ చేపట్టనున్నమని అన్నారు. గత జాతరలలో పనిచేసిన అనుభవం ఉన్న అధికారులను ప్రస్తుతం బందోబస్తుకు ఉపయోగించు కుంటున్నమని అన్నారు. 475 సీసీ కెమెరాలతో నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామని చెప్పారు. భక్తులు తమ వాహనాలను రహదారులపై ఆపవద్దని, గతంలో కన్నా 500 ఎకరాల స్థలాన్ని పార్కింగ్‌టు కేటాయించడం జరిగిందని ప్రజలు సరి యైన విధంగా పోలీస్ వారి మార్గదర్శకాలను పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని సూచించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో వన దేవతలను దర్శించుకునేలా అన్ని చర్యలను తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ లక్ష్మణ్ రావు, సిఐ దుగ్గొండి కిషన్ (మేడారం జాతర మీడియా లైజనింగ్ ఆఫీసర్), సిఐ స్పెషల్ బ్రాంచ్ కిరణ్ పాల్గొన్నారు.

బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం

నవ తెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

సీఎం రేవంత్‌రెడ్డిని చెప్పుతో కొడుతా అని బీఆర్ఎస్ నాయకుడు బాల్క సుమన్ అనడం అమానుషమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ నాయకుడు బాల్క సుమన్, విజయ సాయి రెడ్డిల దిష్టిబొమ్మలను కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు. అనంతరం రఘు మాట్లాడుతూ కేసీఆర్ గడీలో బానిస బాల్క సుమన్ అని, కేసీఆర్ మోచేతినీళ్ల తాగుతూ డ్రామారావు చెప్పినట్లు చేయడం విడ్డురంగా ఉందన్నారు. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసి సుమన్‌పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా తరిమికొట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, లాలయ్య, ఎల్లయ్య, ఆయూబ్, ఖలీల్, నర్సింగరావు, రంజిత్, కిషోర్, భాగ్య, గౌస్, శ్రీనివాస్, వీసం నర్సయ్య, వంగపండ్ల రవి, సిరాజ్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణులు బుదవారం మండల కేంద్రం లోని తెలంగాణ సెంటర్లో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇష్టమొచ్చినట్టు తులనాడిన బాల్క సుమన్ పై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య,జిల్లా సెక్రెటరీ తూడి భగవాన్ రెడ్డి,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నరసింహారావు,మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ ఖాన్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాటబోయిన నరసింహారావు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదాయతుల్లా,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, మండవ రామకృష్ణ,పొదెం నాగేష్,ఎట్టి సారయ్య, బండపల్లి నరసయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, వీరగాని వెంకటేశ్వర్లు,పందిరి మోహన్,పూనేం ప్రశాంత్,సంగే కోటి తదితరులు పాల్గొన్నారు

విశ్వకర్మ పథకంపై అవగాహన

నవతెలంగాణ - ములుగు

ఈ నెల 10 న స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కేంద్ర ప్రభుత్వ "ప్రధాన "మంత్రి విశ్వకర్మ" అని పిలవబడి కొత్త పథకంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం తెలిపారు. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం సాంప్రదాయ, అసంఘటిత రంగంలో స్వహస్తాలతో లేదా పరికరాలతో ఉత్పత్తులు తయారు చేయువారు తమ తమ వృత్తులలో ఆధునిక ఉపకరణాలు నైపుణ్యంగా వినియోగించుకోవాలని అన్నారు. వృత్తి కళాకారులు, హస్తకళాకారులు సంప్రదాయాన్ని పరిరక్షిస్తూ, మరింత అభివృద్ధి చెందుటకు, వాటిపై అవగాహన పెంపొందేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పథకంతో జిల్లాలో అధిక సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ అన్నారు. మొత్తం 18 వృత్తులలో నిమగ్నమై వున్న సాంప్రదాయ చేతివృత్తులవారు, హస్తకళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

ఈవీఎం ఎఫ్ఎల్‌సి నిర్వహణ తనిఖీ

నవతెలంగాణ - ములుగు

రానున్న పార్లమెంట్ ఎన్నికల కొరకు నిర్వహిస్తున్న ఎఫ్.ఎల్.సి., వెబ్ కాస్టింగ్, ఈవియంలను భద్రపరచడం మరియు వెబ్ కాస్టింగ్ గదులను బుధవారం హరిప్రసాద్, సహాయ కార్యదర్శి, సీఈవో, తెలంగాణ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కు విచ్చేసిన హరి ప్రసాద్, సహాయ కార్యదర్శి కి రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ములుగు జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఫిబ్రవరి 5 నుండి 9 వరకు ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో చేపడుతున్న ఎఫ్ఎల్‌సి, ఎన్నికల ఏర్పాట్ల గురించి, ఎఫ్.ఎల్.సి నిర్వహణ, ఈవియంలో గోడౌన్‌లో ఈవీయం బ్యాలెట్ యూనిట్(బి యు) కంట్రోలింగ్ యూనిట్(సియు), వివిపాట్ యంత్రాల వివరాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణు గోపాల్, ఎలక్షన్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక పారిశుధ్యం

- పంచాయతీ స్పెషల్ అధికారి దామోదర స్వామి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

మేజర్ గ్రామ పంచాయతీ ఏటూరునాగారం పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఏటూరునాగారం స్పెషల్ ఆఫీసర్ దామోరదస్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని దామోదరస్వామి ప్రారంభించారు. ఈనెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు ఉన్నాయన్నారు. చెత్తాచెదారం, రోడ్లు శుభ్రం చేయడం, మురికికాల్వల్లో చెత్తాచెదారం తొలగింపు వంటి పనులు చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా శిథిలమైన భవనాలు, ఇళ్లు ఉంటే తొలగించడం జరుగుతుందన్నారు. రోడ్ల మరమ్మతులు, తాగునీటి సమస్యలు, విద్యుత్ లైట్ల పునరుద్ధరణ వంటి పనులు చేపడుతామన్నారు. ప్రజలు ఏదైనా సమస్యలుంటే వెంటనే గ్రామ పంచాయతీలోని ఫిర్యాదు పుస్తకంలో నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి, బిల్ కలెక్టర్ రవీందర్, కుమార్, వెంకన్న, లక్ష్మినారాయణ, దయాకర్, ప్రణయ్, శ్రీను, మినాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభా పరీక్షల కరపత్రం విడుదల చేసిన ఎస్సై

నవతెలంగాణ-మంగపేట

ఈ నెల 13న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించబోయే పదవ తరగతి ప్రతిభ పరీక్షల కరపత్రాన్ని బుధవారం ఎస్సై గోదరి రవి కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రవి కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు తమ ప్రతిభను తెలుసుకుని మెరుగు పరుచుకునే విధంగా ఎస్ఎఫ్ఐ ముందస్తుగా ఈ పరీక్షలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎల్ రవి, ఏటూరు నాగారం డివిజన్ కార్యదర్శి జాగటి రవి తేజ,మంగపేట మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు జాడి యుగేందర్ వంకాయల సిద్దు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడం అదృష్టం

- తాజా మాజీ సర్పంచ్ గోల్కొండ శైలజ సురేష్

నవతెలంగాణ-ములుగు

సర్పంచ్‌గా ప్రజలకు సేవ చేయడం తన అదృష్టమని సర్పంచ్ గోల్కొండ శైలజసురేష్ అన్నారు. బుధవారం మమ్మద్‌గౌస్‌పల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన సన్మాన సమావేశంలో వారు మాట్లాడారు. ఐదేళ్లు సర్పంచ్ గా తన పాలన కొనసాగడానికి సహకరించిన వార్డు సభ్యులకి, ప్రజలకి, సిబ్బందికి కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు. మమ్మద్ గౌస్ పల్లి గ్రామం అభివృద్ధిలో దూసుకుపోతుందని, తన హయాంలో పల్లెప్రకృతి వనం, డంపింగ్ యార్డు, శ్మశాన వాటిక సిసి రోడ్లు, సైడ్ డ్రైన్లు,ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, టాయిలెట్లు అభివృద్ధి పనులను చేసినట్టు తెలిపారు. అలాగే గ్రామానికి రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు వచ్చింది జాతీయ స్థాయికి నామినేట్ అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ తిప్పారపు కవిత కిషన్ రావు, పంచాయతీ కార్యదర్శి ఉస్మాన్,వార్డు సభ్యులు గాజుల రాజన్న, బండారి లక్ష్మీ రాజన్న, ఉప్పుల రవి,గాజుల సాంబయ్య,పసుల అనూష చిరంజీవి,గుర్రాల కరుణ కృష్ణారెడ్డి, మేకల ప్రశాంత్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మొగిలి, ముంజల కుమారస్వామి, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాటశాల గ్రంథాలయాలను ప్రణాళికా యుతంగా నడపాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎండి అబ్దుల్ హైదర్

నవతెలంగాణ-ములుగు



జిల్లాలోని 17 ప్రాథమిక పాఠశాలలు 40 ప్రాథమికోన్నత పాఠశాలలు 9 ఉన్నత పాఠశాలలలో గ్రంథాలయ నిర్వహణకు గాను 17232 పుస్తకాలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎండి అబ్దుల్ హైదర్ సంబంధిత పాటశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదివే సామర్థ్యం కలిగిన విద్యార్థులకు చదవడం ఒక అలవాటుగా మారాలని దాని ద్వార వారిలో విషయ పరిజ్ఞానం, విచక్షణ శక్తి, ఉత్తమ వైఖరులు, సహనశీలత పెరుగుతాయని, విరామ సమయము సద్వినియోగంఅవుతుందని చెప్పారు. గ్రంథాలయాలు సమర్థ వంతంగా నిర్వహించడానికి ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వటం జరిగిందని చెప్పారు. విద్యార్థుల స్థాయిని బట్టి పుస్తకాలను అందుబాటులో ఉంచాలని,పాటశాలలో ప్రతీ తరగతి కి ప్రతీ రోజు గ్రంథాలయ పీరియడ్ ఏర్పాటు చేయాలి అని చెప్పారు.భాషాభివృద్ధి వాతావరణం ఉండాలని, పఠన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పాటశాల ల గ్రంథాలయాల సమన్వయ కర్త బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ పాటశాల లో విద్యార్థులతో కూడిన పాటశాల గ్రంథాలయ నిర్వహణ సమితి ని ఏర్పాటు చేయాలని సూచించారు ఈ సమితి లో ప్రతీ తరగతి నుండి ముగ్గురు విద్యార్థులు సభ్యులుగా ఉండి గ్రంథాలయంను నిర్వహిస్తారని చెప్పారు.విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వటం తీసుకోవడం వాటిని భద్ర పరచడం వీరి ప్రధాన బాధ్యత, గ్రంథాలయం కోసం మంచి గదిని ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ప్రతీ నెలలో జరిగే తల్లి తండ్రుల సమావేశం లో విద్యార్థులతో పఠన కృత్యాలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు రాజు అర్కం,సాంబయ్య, ఎంఈఓ శ్రీనివాసులు, దివాకర్, సందీప్, ఆసిఫ్, విష్ణు తదితరుల పాల్గొన్నారు.